

పూర్ణాహుతితో ముగిసిన శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి పవిత్రోత్సవాలు


Truth of News

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్: మహ్మద్ షఫీ అహ్మద్



IRS PUBLICATIONS

irspublications12@gmail.com



గురువారం 31 అక్టోబర్ 2024 తిరుపతి

సంపుటి 1 సంచిక 135 పేజీలు 08 వెల: రూ.6.00

Published from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi


# రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టండి

## - విదేశీ పారిశ్రామిక వేత్తలకు లోకేష్ విజ్ఞప్తి

**అమరావతి-సూర్య వాస్తవం**

రాష్ట్రంలో అమెజాన్ డాటా సెంటర్ ఏర్పాటు చేయాలని అమెజాన్ వెబ్ సర్వీసెస్ (ఎడబ్ల్యూఎస్) మేనేజింగ్ డైరెక్టర్ రేచల్ స్కాఫ్‌ను విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ కోరారు. అమెరికా పర్యటనలో భాగంగా లాస్‌వెగాస్‌లో ఐటి సర్వ్ సినర్జీ సదస్సుకు బుధవారం లోకేష్ హాజరయ్యారు. ఆ ప్రాంగణంలోనే అమెజాన్ వెబ్ సర్వీసెస్ (ఎడబ్ల్యూఎస్) మేనేజింగ్ డైరెక్టర్ రేచల్ స్కాఫ్‌ను కలిసి రాష్ట్రంలో పెట్టుబడుల అవకాశాలను పరిశీలించాలని కోరారు. క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో ఎపి డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ లక్ష్యాల సాధనకు ఎడబ్ల్యూఎస్ నాయకత్వం ఉపకరిస్తుందని చెప్పారు. స్మార్ట్ గవర్నెన్స్ కోసం తమ ప్రభుత్వం రూపొందిస్తున్న ప్రణాళికల అమలులో ఎడబ్ల్యూఎస్ సేవలు కీలకపాత్ర వహించే అవకాశాలున్నాయని తెలిపారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్టుల్లో మౌలిక సదుపాయాలు, పట్టణ ప్రణాళిక, పౌరసేవలకు ఎడబ్ల్యూఎస్ సహకారం అవసరమని తెలిపారు. ఎపిలో క్లౌడ్ సేవలు అందించే అంశాన్ని పరిశీలిస్తామని లోకేష్‌తో రేచల్ చెప్పారు. టెక్ టాలెంట్ డెవలప్‌మెంట్ కేంద్రాన్ని నెలకొల్పడానికి రేవేచర్ భాగస్వామ్యం వహించాలని ఆ సంస్థ సిఇవో అశ్విన్ భరత్‌ను లోకేష్ కోరారు. బ్రాండ్ ఆంధ్రప్రదేశ్ రూపకల్పనకు మద్దతు ఇవ్వాలని పెప్సికో మాజీ సిఇవో ఇంద్రా నూయిని లోకేష్ కోరారు. ఐటి సర్వ్ సినర్జీ సమ్మిట్ ప్రాంగణంలో నూయితో భేటీ అయ్యారు. సిఎం చంద్రబాబు నేతృత్వంలో ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలు అమలు చేస్తూ వేగవంతమైన అభివృద్ధి దిశగా ఎపి ముందుకు సాగుతోందన్నారు.



టెక్నాలజీ, తయారీరంగంలో భాగస్వాములు కావాలని కోరారు. మహిళలకు సాధికారత కల్పించే ఆలోచనలను తమతో పంచుకోవాలని తెలిపారు.

**ఎఐ వినియోగంతో సమస్యలకు చెక్**

ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఎఐ) వినియోగంతో పరిపాలనలో దీర్ఘకాల సమస్యలకు చెక్ పెట్టొచ్చని లోకేష్ అన్నారు. ఎఐను సమర్థవంతంగా వినియోగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తమ లక్ష్యమని చెప్పారు. ఐటి సర్వ్ అలయెన్స్ సినర్జీ సదస్సుకు విశిష్ట అతిథిగా హాజరై లోకేష్ మాట్లాడారు. భారత్‌లో డాటా విప్లవం రాబోతోందన్నారు. ఈ రంగంలో 300 బిలియన్ డాలర్ల పెట్టుబడులు దేశంలోకి రాబోతున్నాయని తెలిపారు. రాష్ట్రాభివృద్ధి విషయంలో ఇతర రాష్ట్రాలతో కాకుండా ఇతర దేశాలతో పోటీ పడతామని చెప్పారు. ఇటీవల కృష్ణానది వరదల సమయంలో వ్యవసాయానికి వాడే డ్రోన్లను వరద బాధితులకు సాయం అందించేందుకు ఉపయోగించామని తెలిపారు.

# హారిస్ వైపే భారతీయ అమెరికన్ల మొగ్గ

❖ 2020తో పోలిస్తే తగ్గిన మద్దతు

❖ తాజా సర్వేలో వెల్లడి



**వాషింగ్టన్-సూర్య వాస్తవం**

డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలా హారిస్‌వైపే భారతీయ అమెరికన్లు మొగ్గు చూపుతున్నారని తాజా సర్వేలో వెల్లడైంది. 61 శాతం మంది హారిస్‌కే ఓటు వేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. 31 శాతం మంది ట్రంప్‌కు మద్దతిస్తున్నారు. యుగవ్‌తో కలిసి కార్నేజ్ ఎండోమెంట్ ఫర్ ఇంటర్నేషనల్ పీస్ నిర్వహించిన ఇండియన్ అమెరికన్ యాటిట్యూడ్స్ సర్వే (ఐఎఎస్) 2024లో ఈ విషయాలు వెల్లడయ్యాయి. ఈ సర్వే వివరాలను సోమవారం ప్రచురించారు. అయితే డెమోక్రాట్లకు ఆందోళన కలిగించే అంశాలు కూడా కొన్ని వున్నాయి. 2020తో పోలిస్తే డెమోక్రటిక్ అభ్యర్థికి భారతీయ అమెరికన్ల మద్దతు కొంచెం తగ్గిందనే చెప్పాల్సి వస్తుందని సర్వే పేర్కొంటోంది. ఆనాడు 68శాతం మంది జో బైడెన్‌కు మద్దతిచ్చారు. ఇప్పుడు డెమోక్రటిక్ పార్టీకి మద్దతు 61 శాతానికి పడిపోయింది. అలాగే నాలుగేళ్ళ నాడు ట్రంప్‌కు 22 శాతమే మద్దతు రాగా, ఇప్పుడు అది 31 శాతానికి పెరిగింది. తాము డెమోక్రాట్లమని చెప్పుకునే ఇండియన్

- మిగతా 2లో..

# అర్హులైన పేదలకు కేంద్ర పథకాలు అందించాలి

**తిరుపతి-సూర్య వాస్తవం**

తిరుపతి జిల్లా సమన్వయ అభివృద్ధి మరియు పర్యవేక్షణ కమిటీ సమావేశం నిర్వహణ ద్వారా మన జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు సమన్వయంతో అందేలా అధికారులు చిత్త శుద్ధితో ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలని దిశా కమిటీ చైర్ పర్సన్ తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద రావు కో చైర్ పర్సన్, మెంబర్ సెక్రెటరీ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ సంయుక్తంగా పేర్కొన్నారు. బుధవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు తిరుపతి జిల్లా సమన్వయ అభివృద్ధి మరియు పర్యవేక్షణ కమిటీ సమావేశం గౌ. తిరుపతి ఎంపీ అధ్యక్షతన చిత్తూరు ఎంపీ కో చైర్ పర్సన్ గా, జిల్లా కలెక్టర్ మెంబర్ సెక్రెటరీ -దిశ హెూదాలో నిర్వహించగా నెల్లూరు జడ్పీ చైర్మన్ ఆనం అరుణమ్మ, గౌరవ తిరుపతి శాసన సభ్యులు ఆరని శ్రీనివాసులు, జెసి శుభం



బన్సల్, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ నారపు రెడ్డి మౌర్య, మండల ఎంపీపీ లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఎంపీ తిరుపతి చైర్ పర్సన్ - దిశ హెూదాలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రతినిధిగా ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. ఇది తొలి సమావేశం అని తెలిపారు. వచ్చే సారి నిర్వహించే సమావేశానికి లక్ష్య సాధనలో పురోగతి సాధించి సంబంధిత అధికారులు పూర్తి వివరాలతో, హాజరు కావాల్సి ఉంటుందని గైర్హాజరైనచో నోటీసులు పంపి చర్యలు ఉంటాయని అన్నారు. ఇతర రాష్ట్రాలు, జిల్లాలతో పోటీపడి పనిచేసి లక్ష్యసాధన దిశగా అధికారులు అప్రమత్తంగా పని చేసి జిల్లాను ముందంజలో నిలపాలని కోరారు. అధికారులు నిబద్ధతతో పని చేయాలని, నిష్పక్ష పాతంగా పని చేసి అర్హులైన వారికి అందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని అన్నారు. అర్హులైన వారికి కేంద్ర ప్రభుత్వ పథకాలను అందేలా చూడాలని,

- మిగతా 2లో..



## 1న ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ




సూర్య వాస్తవం దినపత్రికలో ని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి


# పోలీసు సేవలు ప్రతిఒక్కరికీ అవసరం

▶ జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు

▶ పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ 'కొవ్వొత్తులతో ఘన నివాళి'

**తిరుపతి-సూర్య వాస్తవం**



పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్స వాలు-2024 లలో భాగంగా పోలీస్ అమరవీరుల సేవలు, త్యాగాలను స్మరించు కుంటూ వారికి సంఘీభావం తెలుపుతూ, జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరా యుడు పోలీస్ అధికారులు ,సిబ్బంది తో కలిసి ఈరోజు సాయంత్రం జిల్లా పోలీస్ పెరేడ్ మైదానం అమరవీరుల స్థూపం వద్ద కొవ్వొత్తులను వెలిగించి రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ దీపం తనని తానూ కాల్చుకుంటూ ఆరిపోతూ కూడా వెలుగునిస్తుంది. అదేవిధంగానే పోలీస్ అమరవీరుల త్యాగాలు కూడా. ప్రాణం పోతున్నా కూడా సమాజంలో వెలుగును నింపి అమరులైనారు. దీపపు కాంతి వలే అమరవీరుల త్యాగాలను ఆదర్శంగా తీసుకొని ప్రజలకు కావలసిన సేవలన్నీ నిష్పాక్షపాతంగా వారికి అందిస్తామన్నారు.

పోలీసుల యొక్క సేవ ప్రతి ఒక్కరికి ఏదో ఒక సందర్భంలో అవసరం వస్తుంది. ఆ సందర్భాలలో కొన్ని కష్టమైనా, ప్రజా రక్షణ కోసం పనిచేయాల్సి వస్తుంది. ఇందులో ఎన్నో త్యాగాలు కూడా ఉంటాయి. 24 గంటలూ ప్రజా సేవ కోసం ముందుండి రక్షణ కల్పించేది ఒక్క పోలీస్ శాఖ మాత్రమే. వ్యక్తిగతంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా అది బయటకు కనబడకుండా ఎంతో మంది ఇప్పటికి విధులు నిర్వహిస్తూనే ఉన్నారు. వీరి త్యాగాలను ఎప్పటికీ మర్చిపోకూడదని తెలియజేసారు. సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ

- మిగతా 2లో..

# కార్మికుల చేతుల్లోనే తిరుపతి పరిశుభ్రత



**తిరుపతి-సూర్య వాస్తవం**

తిరపతి నగరంలో పారిశుధ్యం పెంపొందించి, పచ్చదనం పెంచడంలో పారిశుద్ధ కార్మికుల పాత్ర కీలకమైందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు పారిశుధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు అన్ని విధాల కృషి చేస్తామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అన్నారు. బుధవారం స్థానిక కచ్చపి ఆడిటోరియంలో స్వచ్ఛ దివాళి - శుభ దివాళి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కమిషనర్ ఎన్.మౌర్యలు పాల్గొని పారిశుద్ధ కార్మికులకు పిపిఈకిట్లు, బట్టలు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ దీపావళి పండుగను నగర ప్రజలందరూ సుఖ సంతోషాలతో జరుపుకోవాలన్నారు. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన తిరుపతి

- మిగతా 2లో..

## హారిస్ వైపే భారతీయ

# అమెరికన్ల మొగ్గు

(మొదటిపేజీ తరువాయి)

అమెరికన్స్ సంఖ్య కూడా 56 శాతం నండి 47 శాతానికి క్షీణించింది. అలాగే డెమోక్రాట్లవైపు మొగ్గుచూపే వారి సంఖ్య కూడా 66 శాతం నుండి 57 శాతానికి పడిపోయింది. 40 ఏళ్లలోపు వయస్సు వున్న ఇండియన్ అమెరికన్ పురుషుల్లో 48 శాతం మంది ట్రంప్‌తో వున్నారు. హారిస్ వైపు 44 శాతం మందే వున్నారు. అమెరికా ఎన్నికల చరిత్రలో రిపబ్లికన్ అభ్యర్థికి యువ భారతీయ పురుషులు మద్దతు పెరగడం ఇదే మొట్టమొదటిసారి. భారత్‌లో జన్మించి, అమెరికాలో స్థిరపడిన వారితో పోల్చుకుంటే అమెరికాలో జన్మించిన భారతీయ సంతతి వర్గాల్లో కూడా ట్రంప్‌కే మద్దతు ఎక్కువగా వుంది. ఇండియన్ అమెరికన్ ఓటర్లలో దేశ ఆర్థిక పరిస్థితుల పట్ల ఆందోళనల తర్వాత రెండో ప్రధానమైన అంశంగా అబార్షన్ హక్కులు వుంది. డెమోక్రటిక్ పార్టీ కీలక ప్రచారంశం కూడా ఇదే. ట్రంప్‌కు వున్న మద్దతుతో పోల్చుకుంటే అన్ని వయస్సుల మహిళా ఓటర్లు కూడా హారిస్ వైపే మొగ్గు చూపుతున్నారని సర్వే వెల్లడిస్తోంది. అలాగే పురుషుల్లో కూడా ఈ చీలిక కనిపిస్తోంది. వృద్ధులైన ఓటర్లు హారిస్‌కే మద్దతిస్తున్నారు. నాలుగేళ్ళనాటితో పోల్చుకుంటే దేశీ ఓటర్లు కూడా ఎక్కువమంది వామపక్షం వైపు మొగ్గు చూపుతున్నారు. జాన్స్ హాప్కిన్స్ యూనివర్శిటీకి చెందిన దేవేష్ కపూర్, కార్నేజ్ ఎండోమెంట్‌కి చెందిన మిలాన్ వైష్ణవ్, అమెరికన్ యూనివర్శిటీకి చెందిన సుమిత్రా బదరినాథన్‌లు ఈ సర్వే నిర్వహించారు. సెప్టెంబరు రెండో వారం నుండి అక్టోబరు రెండో వారం వరకు 714 మంది ఇండియన్ అమెరికన్‌లను వీరు సర్వే చేశారు. 2020లో కూడా ఇదే రీతిలో సర్వే జరిగింది. ఇండియన్ అమెరికన్స్‌లో రాజకీయ, సామాజిక వైఖరులను పరిశీలించే రీతిలో జరిగిన మొట్టమొదటి సర్వే అది. హారిస్‌కు మద్దతిస్తున్న వారిలో మొదటి స్థానంలో ఆఫ్రికన్ అమెరికన్స్ వున్నారు. వీరు 77 శాతంగా వున్నారు. ఆ తర్వాత ఇండియన్ అమెరికన్స్ 61 శాతంగా వున్నారు. 58 శాతం మంది హిస్పానిక్స్, 41 శాతంమంది శ్వేత జాతీయల మద్దతు హారిస్‌కు వుంది. అలాగే వామపక్ష భావజాలం వైపు మొగ్గు చూపుతున్న వారిలో హారిస్‌కు మద్దతిచ్చే వారి సంఖ్య 47 నుండి 55 శాతానికి పెరిగింది. దేశవ్యాప్తంగా 52లక్షల మంది భారతీయ మూలాలు కలిగిన వారు అమెరికాలో వున్నారు. వారిలో 26లక్షల మంది అమెరికన్ పౌరులు గానే సర్వే అంచనా వేసింది. అమెరికాలో రెండో అతిపెద్ద వలస సమూహంగా ఇండియన్ అమెరికన్స్ వున్నారు. మొదటి స్థానం మెక్సికన్ అమెరికన్స్. ఈ నేపథ్యంలో ఇండియన్ అమెరికన్స్ కీలకమైన ఓటింగ్ సమూహంగా మారారు. వీరిలో 96శాతంమంది ఓటర్లే. వారి ప్రధాన ఆదాయం వార్షికంగా 1,53,000 డాలర్లుగా వుంది. అంటే జాతీయ సగటుకన్నా రెట్టింపు అని సర్వే పేర్కొంది. వారి రాజకీయ ప్రభావం కూడా పరిగణనలోకి తీసకునే రీతిలోనే వుంది. హారిస్ నామినేషన్ సమయంలో ఆ అంశం బాగా కనిపించింది. ఆర్థిక, వ్యాపార, విద్యా, వైద్య రంగాల్లో కూడా వీరు వుండడంతో ప్రజా జీవనంలో వారి ప్రాబల్యం ఎక్కువగానే వుంది. పైగా డోలాయమానం అధికంగా వుండే రాష్ట్రాల్లో వీరు ప్రధానంగా వుండడం మరో కీలకాంశం.

# పోలీసు సేవలు ప్రతిఒక్కరికీ అవసరం



(మొదటిపేజీ తరువాయి)

కోసం పోలీసులు తమ వ్యక్తిగత జీవితాన్ని నిరంతరం త్యాగం చేస్తూ ప్రజా సేవలో ముందుంటారు ఈ క్రమంలో ఎంతోమంది పోలీసులు అమరులైనారు. ఈ విధంగా అమరులైన పోలీసులను, వారి సేవలను త్యాగాలను స్మరించుకుంటూ ఘనమైన నివాళులు అర్పించడం మన నైతిక బాధ్యత అని జిల్లా ఎస్పీ అన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ శ్రీనివాస రావు సాయుధ దళం, డిఎస్పీలు గిరిధర ఎస్బి, వెంకటనారాయణ తిరుపతి, చిరంజీవి ఏఆర్, సిఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది మరియు విద్యార్థులు అశేషంగా పాల్గొన్నారు.

## 1న ఉచిత గ్యాస్

# సిలిండర్ల పంపిణీ

**తిరుపతి-సూర్య వాస్తవం**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నవంబర్ 1న రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత గ్యాస్ సిలిండర్ ల పంపిణీ కార్యక్రమాన్ని శ్రీకాకుళం నుండి ప్రారంభించ నుండగా జిల్లాలోని అన్ని నియోజక వర్గాల్లో ఉచిత గ్యాస్ పంపిణీ పండుగ వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్‌తో కలిసి అందరూ డిఆర్ఓ, జిల్లా సివిల్ సప్లైస్ అధికారి రాజు, ఆర్డీఓ లు, మునిసిపల్ కమిషనర్లు ,తాసిల్దార్లు ఎంపీడీవోలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి నవంబర్ 1 శుక్రవారం నుండి ప్రారంభం కానున్న "ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం" అమలు కార్యక్రమం పై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని నియోజకవర్గాలలో ఎంపీ, ఎమ్మెల్యే తదితర ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేసి కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. అలాగే జిల్లా స్థాయి కార్యక్రమం చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం దామల చెరువు నందు నిర్వహించనున్నట్లు ఏర్పాట్లు పక్కాగా ఏర్పాటు ఉండాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం బిపిఎల్ తెల్ల రేషన్ కార్డు కలిగి ఆధార్ అనుసంధానం చేసుకున్న వినియోగదారులకు ప్రతి ఆర్థిక సంవత్సరానికి మూడు ఉచిత ఎల్ పి జి గ్యాస్ సిలిండర్ ల పంపిణీకి శ్రీకారం చుట్టనుందని అన్నారు. మన జిల్లాలో 600307 కార్డులు ఉన్నాయని, యాక్టివ్ గ్యాస్ కనెక్షన్ కలిగి మరియు తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్క వినియోగదారుడు ప్రభుత్వం వారు ప్రకటించిన మూడు ఉచిత సిలిండర్ల పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మొదట గ్యాస్ ఏజెన్సీ వద్ద డబ్బులు చెల్లించవలెనని, తదుపరి గ్యాస్ సబ్సిడీ నగదు 48 గం.లలో వినియోగదారుని బ్యాంక్ ఖాతాలకు చెల్లింపు జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని, జిల్లాలో ఈ కార్య క్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు.

## అర్హులైన పేదలకు

# కేంద్ర పథకాలు అందించాలి

(మొదటిపేజీ తరువాయి)

ఎవరైనా అడ్డుకుంటే పై స్థాయిలో ఫిర్యాదు చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఎంపీ చిత్తూరు కో చైర్ పర్సన్ –దిశ హెూదాలో మాట్లాడుతూ కేంద్ర నుండి రాష్ట్రాల్లో సుమారు 54 పథకాలు అమలు అవుతున్నాయని, వీటి అమలు తీరు, పేద ప్రజలకు సక్రమంగా అందుతున్నాయా లేదా అని సమీక్షించుకుని వాటిని సక్రమంగా వినియోగం కొరకు చర్యలు తీసుకునేందుకు ఈ సమావేశం ఉద్దేశ్యం అని తెలిపారు. కొన్నింటిలో పూర్తి కేంద్ర ప్రభుత్వ పథకాలు, మరి కొన్ని కేంద్ర రాష్ట్ర భాగస్వామ్యంతో అమలు అయ్యే పథకాలు ఉంటాయని, వాటిలో బిసి, ఎస్సి,ఎస్టీ, మైనారిటీ తదితర వర్గాల వారికి కేంద్రం నుండి రాష్ట్ర, జిల్లా, గ్రామ స్థాయి, పట్టణ వార్డు స్థాయి వరకు ప్రభుత్వ ఫలితాలు సక్రమంగా అందేలా అధికారుల పనితీరు ఉండాలని తెలిపారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సభ్య కార్యదర్శి హెూదాలో మాట్లాడుతూ కేంద్రం నుండి అమలు అవుతున్న పథకాలను సమన్వయంతో అమలు కొరకు జిల్లాల్లో సమన్వయ అభివృద్ధి మరియు పర్యవేక్షణ కమిటీ సమావేశం మూడు నెలలకు ఒకసారి నిర్వహించుకునేలా కేంద్ర ప్రభుత్వ నిర్దేశాలు మేరకు నిర్వహించు కుంటున్నామని, గౌ. ప్రధాన మంత్రి ఈ అంశంపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తూ ఉంటారని అన్నారు. అర్హులైన పేదలకు, లబ్ధిదారులకు ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజా సంక్షేమ పథకాలను అందించాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు ఉంటాయని తెలిపారు. తదుపరి సమావేశం వచ్చే సంవత్సరం జనవరి మూడవ వారం ఉంటుందని తెలిపారు. సమావేశానికి సంబంధించిన సమాచారం గౌరవ సభ్యులకు ఇవ్వబడుతుందని పూర్తిస్థాయిలో ఒక రోజంతా ఈ సమావేశాన్ని నిర్వహించడానికి చర్యలు తీసుకుంటామని కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు అందే ప్రతి శాఖ ఈ సమావేశానికి తప్పక హాజరు కావాల్సి ఉంటుందని తెలిపారు.

దిశ సమీక్షలో చైర్ పర్సన్, కో చైర్ పర్సన్ సమీక్షిస్తూ వ్యవసాయ శాఖ పెస్టిసైడ్ వాడకం, భూసార పరీక్షా కేంద్రం, సిసిఆర్సి కార్డులు క్రాప్ ఇన్సూరెన్స్ అంశాలపై అధికారులు వివరిస్తూ భూసార పరీక్షా కేంద్రం ఒకటే ఉందని ఇంకనూ అవసరం ఉందని తెలుపుతూ నివేదిక అందిస్తామని తెలిపారు. గాజుల మండ్యం షుగర్ ఫ్యాక్టరీ రీ ఓపెనింగ్ కొరకు సభ్యులు కోరగా వచ్చే నెల మొదటి వారంలో అక్కడి రైతులతో చర్చించి కో–ఆపరేటివ్ అధికారులతో కలిపి కమిటీ ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఎన్టీఆర్ హౌసింగ్ పురోగతి మరింతగా ఉండాలని సూచించారు. టిడ్కో నందు నిధుల లేమితో పనులు పురోగతి లేదని అధికారులు తెలిపారు. పిఎం ఉజ్వల యోజన పై గ్యాస్ సిలిండర్లపై గ్రామీణ ప్రాంతాల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. సివిల్ సప్లైస్ బియ్యం పక్కదారి పట్టకుండా చూడాలని, ఆలాంటివి గుర్తిస్తే కేసులు నమోదు చేయాలని, వాటి వివరాలు తదుపరి సమావేశంలో సమర్పించాలని స్పష్టం చేశారు. ఎంపీ ల్యాడ్స్ నిధులు దుర్వినియోగం చూడాలని, మంజూరు చేసిన పనులు త్వరిత గతిన పూర్తి అయ్యేలా చూడాలని అన్నారు. అలాగే సంక్షేమ వసతి గృహాల అధికారులు హాస్టళ్లలో మరుగు దొడ్లు, కిచెన్ వంటి వాటికి మరమ్మత్తుల కొరకు అంచనాలు సీసీ రోడ్లు, డ్రెయిన్లు తదితర నిర్మాణాలకు నిబంధనలకు లోబడి వినియోగించాలని సూచించారు. సి ఎస్ ఆర్ నిధులు కూడా వినియోగానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామీణ కౌశల్ యోజన కింద నిరుద్యోగ యువతకు శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పన ఇచ్చేలా చూడాలన్నారు. స్కిల్ సెన్సస్ నవంబర్ ఒకటి నుండి జరుగుతుందని, అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. అర్హులైన అందరికీ పెన్షన్ల పంపిణీ జరగాలని సూచించారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం అమలు, గ్రామాల్లో ఇన్ఫ్రాస్ట్రక్చర్, ఆస్తుల కల్పన, అనిమల్ షెల్టర్ ల ఏర్పాటు తదితర అంశాల అమలు జిల్లాలో బాగా ఉందని, బడుగు బలహీన వర్గాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, అలాగే ఓపెన్ కేటగిరీ వారి నివాస ప్రాంతాల్లో కూడా మౌలిక సదుపాయాల కల్పన ఏర్పాటు చేయాలని సూచించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా మహిళలకు, శిశువులకు అందించే పౌష్ఠిక ఆహారం, సంపూర్ణ పోషణ అభియాన్ పథకం తదితర కేంద్ర ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందేలా చూడాలని సూచించారు.

సమీక్షలో అంగన్వాడి కార్యకర్తల నియామకం చేపట్టడానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి నవంబర్ నాటికి భర్తీ చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యా శాఖ వారు మెగా పేరెంట్ టీచర్ మీటింగ్, డిఎస్సీ ప్రక్రియ ప్రభుత్వ ఆదేశాల మేరకు వచ్చే నెల చేపట్టాలని , డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం అమలు, తదితర విద్యా సంబంధ అంశాలు పక్కాగా అమలు చేయాలని, విద్యార్థుల పాస్ పర్సంటేజ్ పెరిగేలా ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. మునిసిపల్ కమిషనర్ తిరుపతి అమృత్ 1.ఓ, 2. ఓ, టిఎస్ సిసిఎల్, స్వాప్ , ఎస్బిఎం స్వచ్ఛ భారత్ మిషన్, 15 వ ఆర్థిక సంఘం నిధుల వినియోగం తదితర ప్రాజెక్టుల వివరాలు తెలిపారు. పెండింగ్ లో ఉన్న మల్టీ లెవెల్ పార్కింగ్, ఇంటిగ్రేటెడ్ మునిసిపల్ కాంప్లెక్స్ తదితర ప్రాజెక్టులకు సంబంధించి నిధుల కొరత నుండి ఆగి ఉన్న వాటి పురోగతికి నిధుల మేరకు చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. కార్య క్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల చేతుల్లోనే తిరుపతి పరిశుభ్రత

(మొదటిపేజీ తరువాయి)

పుణ్యక్షేత్రానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వస్తుంటారు. వారందరూ కూడా తిరుపతి నగరంలో పారిశుద్ధ్యన్ని పరిశీలిస్తూ ఉంటారని అన్నారు. నగరపాలక సంస్థలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు చక్కగా పనిచేస్తూనే తిరుపతి పవిత్రత పరిశుభ్రత బాగుంటాయన్నారు. తిరుపతి నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత మీ చేతుల్లోనే ఉందన్నారు. ఆరోగ్య పరిరక్షణ కోసం ఐఓసీఎల్ కంపెనీతో తీపి కిట్లు పంపిణీ చేస్తున్నమన్నారు. మీకు అన్ని విధాలా సహకరిస్తామని మీరు నగరంలో పరిశుభ్రత, పచ్చదనం పెంచేందుకు కృషి చేయాలని అన్నారు. కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ నగరపాలక సంస్థలో పనిచేస్తున్న మనం అందరూ వసుదైక కుటుంబంగా పనిచేస్తేనే నగర శుభ్రంగా ఉంటుందని అన్నారు. ప్రతిరోజు పారిశుధ్య పనులు చేయడం ఒక ఛాలెంజ్ లాంటిది. దీన్ని సమర్థవంతంగా నిర్వహిస్తున్న ప్రతి పారిశుధ్య కార్మికులకి అభినందనలు అన్నారు. మీ రక్షణ మా బాధ్యత అని మీరు ఆరోగ్యంగా ఉండటం కోసం అనేక కార్యక్రమాలు చేస్తున్నమని అన్నారు. ప్రతి సంవత్సరంలా కాకుండా ఈ సారి మీకు బట్టలు, నూనె తదితరాలతో పాటు ప్రత్యేకంగా పిపిఈ కిట్లు అందిస్తున్నామని అన్నారు. మీ అందరి ఆరోగ్యం కోసం సురేష్ కూడా చేస్తున్నా మన్నారు ఇప్పుడు పీఎం జీవన్ జ్యోతి, పీఎం జీవన సురక్ష, అటల్ పెన్షన్ వంటి ప్రత్యేక పథకాల ద్వారా మీకు ఆపద ఏర్పడినప్పుడు మీకు సహాయం చేయడం జరుగుతుందన్నారు. వృత్తిపరంగా మీకే సమస్యలు



ఉన్న మీ హెల్త్ ఆఫీసర్ ఐనా, నన్ను కలసి తెలిపితే వెంటనే పరిష్కరిస్తామన్నారు. మీకు పెన్షన్, పి.ఎఫ్ వంటివి సక్రమంగా జమ అయ్యేలా అన్ని చర్యలు చేపట్టామన్నారు. మీరు ఆరోగ్యంగా ఉంటూ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో తుడా మాజీ చైర్మన్ నరసింహ యాదవ్, అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజనీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.లు మధుబాబు, రమణ, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, నాయకులు అంజి, సత్య, తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ ఒకటి నుండి స్కిల్ సెన్సస్

**తిరుపతి-సూర్య వాస్తవం**

ప్రపంచంలోను మరియు దేశంలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారి ఆదేశాలతో మరియు స్కిల్ డెవలప్మెంట్ శాఖా నారా లోకేష్ సారధ్యంలో ఆంధ్ర రాష్ట్రంలోని 15 నుండి 59 వయస్సు మద్య గల వ్యక్తులకు సంబందించిన విధ్యా అర్హతలు, ఉద్యోగ అనుభవం మరియు వారి మేరుగైన ఉద్యోగ ఆసక్తులను సేకరించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి గా తీర్చిదిద్దేందుకు చేపట్టిన బృహత్తర స్కిల్ సెన్సెస్ సర్వే. ఇప్పటికే గుంటూరు జిల్లా మంగళగిరి మరియు తాటికొండ నియోజక వర్గంలోని తుళ్ళూరు మండలం పరిధిలో స్కిల్ సెన్సెస్ సర్వేను పైలట్ ప్రాజెక్ట్ చేపట్టి పూర్తి చేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాలలో నవంబర్ మొదటి వారంలో ప్రారంభం కాబోతున్న స్కిల్ సెన్సెస్ సర్వేలో భాగంగా కలెక్టర్ గారి సూచనల మేరకు జాయింట్ కలెక్టర్ గారు ముఖ్య అతిథులుగా విచ్చేసి ఈ స్కిల్ సెన్సెస్ సర్వే క్వాలిటీ గా ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి కుటుంబాన్ని కలిసి జాగ్రత్తగా సర్వే చేయాలని ఏ చిన్న తప్పిదం జరగకుండా చూడాలని మన జిల్లా బెస్ట్ క్వాలిటీ సర్వే జరగాలని ఈ సందర్భంగా అందరికి తెలియజేశారు. బుధవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరం నందు కలెక్టర్ గారి ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రతి మండలం లోని ఎంపీడీవో ఆఫీసులో ఉన్న ఒక టెక్నికల్ అసిస్టెంట్, ఎంపీడీవో తరఫున సెక్రటేరియట్ లోని ఒక డిజిటల్ అసిస్టెంట్ మరియు ఒక వెల్ఫేర్ అసిస్టెంట్ శిక్షణా కార్యక్రమానికి పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పన అధికారి, వెంకటరమణ గారు, శ్రీమతి. సుశీల దేవి గారు, డిపిఓ మరియు జిల్లా జి ఎస్డబ్ల్యూ ఆఫీసర్, అలాగే గూడూరు ,శ్రీ కాళహస్తి , సులూరుపేట డిఎల్డివోస్ విచ్చేసి వారి అమూల్యమైన సూచన, సలహాలు ఇవ్వడం జరిగింది. ఎన్ శ్యామ్మోహన్ గారు, రాయలసీమ పర్యవేక్షణ అధికారి, ఏపీ ఎస్ ఎస్ డి సి, వెంకట్రావు, మాస్టర్ ట్రైనరు, మరియు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి,ఆర్. లోకనాథం గారు సర్వే చేపట్టబోయె ఎన్యుమరేటర్లకు శిక్షణా కార్యక్రమాన్ని ఎర్పాటు చేసి దిశా నిర్దేశం చేయడం జరిగింది. కలెక్టర్ జిల్లాలో ఉన్న అందరూ ఎమ్మెల్యేలు, గౌరవ ఎంఎల్సీలు, గౌరవ ఎంపీలకు, అలాగే జిల్లా అధికారులకు, జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో స్కిల్ సెన్సస్ గురించి తెలపడం కూడా జరిగింది. అలాగే గౌరవ ఇన్చార్జి మంత్రి గారు కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు, తొలి 5 సంతకాల్లో భాగంగా స్కిల్ సెన్సెస్ ఫైలుపై సంతకం అంశం గురించి వివరించారు.

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మహ్మద్ షఫీ అహ్మద్

# సంపాదకీయం

## కంచెలతో ఈశాన్యం శాంతించేనా..!

భారత్, మయన్మార్ మధ్య స్వేచ్ఛా రవాణా వ్యవస్థ (ఎఫ్ఎంఆర్)ను రద్దు చేయాలని, మెరుగైన నిఘాకు వీలుగా 1640 కిలోమీటర్ల నిడివి గల సరిహద్దులో కంచె వేయాలని, గస్తీ మార్గం నిర్మించాలని కేంద్ర హోమ్ మంత్రిత్వశాఖ తీసుకున్న నిర్ణయం పట్ల తిరుగుబాటు సంస్థ నేషనల్ సోషలిస్ట్ కౌన్సిల్ ఆఫ్ నాగాలాండ్ (ఐజాక్ ముయివా గ్రూప్) (ఎన్ఎస్‌సిఎన్ ఐఎం) సహా నాగా సంస్థలు, మిజో సంస్థలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాయి. అరుణాచల్‌ప్రదేశ్, అసోం, మణిపూర్ ముఖ్యమంత్రులు ఆ నిర్ణయాన్ని స్వాగతించారు. మిజోరామ్, నాగాలాండ్ ముఖ్యమంత్రులు రెండు దేశాల మధ్య సరిహద్దు పొడుగునా ముళ్ల కంచె వేయడాన్ని వ్యతిరేకిస్తున్నారు. ఆ రాష్ట్రాల్లో ఒక్క అసోం మాత్రమే మయన్మార్‌తో సరిహద్దును పంచుకోవడం లేదు. ఎటువంటి వీసా లేకుండా పరస్పర భూభాగంలోకి 16 కిమీ వరకు వెళ్లడానికి సరిహద్దువాసులను అనుమతిస్తున్న ఎఫ్ఎంఆర్ ఒప్పందాన్ని రద్దు చేయాలని మణిపూర్ ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ 2023 సెప్టెంబర్‌లో కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. 2023 మే 3 నుంచి మణిపూర్‌లో జాతుల మధ్య హింసాకాండ రెచ్చగొట్టడానికి తీవ్రవాదులు ఎఫ్ఎంఆర్‌ను దుర్వినియోగం చేస్తున్నారని మణిపూర్ సిఎం బీరేన్ సింగ్ వాదించారు. భారత్, మయన్మార్ మధ్య 1640 కిలోమీటర్ల నిడివి గల అంతర్జాతీయ సరిహద్దు పొడుగునా కంచె వేయడానికి, రోడ్లు నిర్మించడానికి కేంద్రం రూ. 31 వేల కోట్ల ఖర్చును ఆమోదించినట్లు కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా వెల్లడించారు.బీరేన్ సింగ్ వాదనతో కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా ఏకీభవిస్తూ, భారత్‌మయన్మార్ సరిహద్దులో కంచె నిర్మాణం మణిపూర్‌లో హింసాకాండ కట్టడికి కేంద్రం అనుసరిస్తున్న వ్యూహాల్లో ఒకటి అని చెప్పారు. మణిపూర్‌లో జాతుల మధ్య హింసాకాండకు ప్రధాన కారణమైన సరిహద్దులో 30 కిలోమీటర్ల మేర కంచె పని పూర్తి అయిందని అమిత్ షా తెలియజేశారు. మణిపూర్, కేంద్ర హోమ్ శాఖ మంత్రి వాదనను సహేతుకమైన వ్యక్తులు అంగీకరించడం లేదు. స్వాత్రంత్ర్యం ముందు కాలం నుంచే ఎఫ్ఎంఆర్ అమలులో ఉన్నదని, ఈ ప్రాంతంలో వివిధ జాతి, వర్గాల మధ్య ఆ విధంగా భారీ స్థాయిలో హింసాకాండ చోటు చేసుకోలేదని వారు వాదిస్తున్నారు. మైతైలు కుకీల జాతుల ఘర్షణలు 2023 మేలో మాత్రమే మొదలై ఇప్పటికీ కొనసాగుతున్నాయి. అందువల్ల మణిపూర్ సిఎం, కేంద్ర హోమ్ శాఖ మంత్రి ఆందోళనలు సరికాదన్నారు. ఎఫ్ఎంఆర్ రద్దుకు రెండు దేశాల మధ్య సరిహద్దుల పొడుగునా కంచె వేయడానికి తీసుకున్న నిర్ణయం మయన్మార్, ఆగ్నేయాసియాతో సన్నిహిత వాణిజ్యం, అనుసంధానం, ప్రజల మధ్య సంబంధాల పెంపునకు 'పొరుగు దేశాలు ముందు' విధానం, 'తూర్పు వైపు కార్యాచరణ' అన్న కేంద్ర ప్రభుత్వ ప్రకటిత సిద్ధాంతాలకు భిన్నమైనది.వలస పాలకుల సమయం నుంచి కూడా ఉనికిలో ఉన్న మయన్మార్‌తో మన సరిహద్దు రవాణా వ్యవస్థను కూడా కేంద్ర ప్రభుత్వ నిర్ణయం తిరగతోడుతున్నట్లు అయింది. అది మన సన్నిహిత పొరుగు దేశంతో సరిహద్దును సీల్ చేసినట్లు అయింది. ఇప్పుడు మణిపూర్ మయన్మార్‌తో పంచుకుంటున్న 390 కిమీ సరిహద్దులో దాదాపు పది కిమీ మేర కంచె వేయడమైంది.మిజోరామ్ ప్రధాన విద్యార్థుల సంస్థ మిజో జిర్లాయ్ పావల్ (ఎంజడ్‌పి) భారత్ మయన్మార్ సరిహద్దులో కంచె వేయాలన్న, స్వేచ్ఛా రవాణా వ్యవస్థను రద్దు చేయాలన్న కేంద్రం నిర్ణయం పట్ల ఐజాల్ నిరసన తెలియజేసింది. భారత్, మయన్మార్, బంగ్లాదేశ్ మధ్య బ్రిటిష్ వారు రూపొందించిన అంతర్జాతీయ సరిహద్దులు మిజో ప్రజలను, వారిని సంప్రదించకుండానే వేరు చేశాయని ఎంజడ్‌పి నాయకులు వాదించారు. ఎఫ్ఎంఆర్‌ని వినియోగించుకుంటూ భారత్‌లోకి అక్రమంగా వలస వచ్చేందుకు మయన్మార్‌లోని తమ బంధువులకు సాయం చేస్తున్నారని మణిపూర్ కుకీలపై ఆరోపణలు ఉన్నాయి. 'మయన్మార్‌కు చెందిన చిన్ కుకీ నార్కో ఉగ్రవాదులు' మణిపూర్‌లో హింసాకాండకు బాధ్యులని మైతైలకు ప్రాతినిధ్యం వహిస్తున్న సంస్థ మణిపూర్ సమైక్యత సమన్వయ కమిటీ (సిఒసిఒఎంఐ కొకొమి) ఆరోపించింది. మయన్మార్ నుంచి 'అక్రమ వలస' మైతైల సంస్కృతి, అస్తిత్వానికి ముప్పుగా పరిణమించిందని కొకొమి నేత ఒకరు ఆరోపించారు. కుకీలు మయన్మార్‌లోని 'డ్రగ్ లార్డ్' ప్రేరేపణతో మణిపూర్ కొండల్లో గంజాయి అక్రమంగా సాగు చేస్తున్నారని, ఆ డ్రగ్స్‌ను తక్కిన భారతానికి, ఇతర ఆగ్నేయాసియా దేశాలకు పంపుతున్నారని మైతైల సంస్థలు ఆరోపిస్తున్నాయి. కుకీ సమాజ సంస్థలు ఆ ఆరోపణలను గట్టిగా తిరస్కరించాయి.మణిపూర్‌లో అసోం తరహా ఎన్‌పిఆర్‌ను కోరడం ద్వారాను, భారత్‌లో కుకీల చరిత్రను చెరిపివేయడం ద్వారాను కుకీలు అందరినీ అక్రమ వలసదారులుగా చిత్రించేందుకు మైతైలు ప్రయత్నిస్తున్నారని కుకీలు ఆరోపించారు. భారత్‌లో, మయన్మార్‌లో నివసిస్తున్న గ్రేటర్ జో సమాజాలకు చెందిన ప్రజలను ఒకే సంస్థ కింద 'ఏకీకరణ చేయాలన్న' డిమాండ్‌ను జాతి భావనలను పంచుకునే మిజోలు, కుకీలు, హమర్‌లు తీవ్రతరం చేశారు. భారత్, మయన్మార్ రెండింటిలోనూ ఉన్న కుకీలు, మిజోలు, హమర్‌లు, మయన్మార్, బంగ్లాదేశ్‌కు చెందిన చిన్‌లు గ్రేటర్ జో సమాజంలో ఉన్నారు. బంగ్లాదేశ్ నుంచి సుమారు వెయ్యి మంది చిన్ కాందిశీకులకు మిజోరామ్ కూడా ఆశ్రయం కల్పించింది. 'తిరుగువాటువాదులు', బంగ్లాదేశ్ భద్రత బలగాల మధ్య సంఘర్షణ అనంతరం వారు చిట్టగాంగ్ పర్వత శ్రేణులకు పారిపోయారు.శతాబ్దాల తరబడి సీమాంతర గిరిజన సమాజాల మధ్య సన్నిహిత సాంప్రదాయక, ఆచారగత, బంధుత్వ సంబంధాలు, వలస పాలన నాటి సరిహద్దుల కృత్రిమ, నిరంకుశ స్వభావాన్ని గుర్తిస్తూ ఎఫ్ఎంఆర్ రూపొందింది.

బ్రిటిష్ వారు అసోం, మణిపూర్‌లను (మొదటి బర్మా యుద్ధం తరువాత బర్మీస్ కాన్‌బాంగ్ రాజవంశం నుంచి స్వాధీనం చేసుకున్న ఇతర ప్రాంతాలతో పాటు) తమ అధీనంలో తీసుకున్నప్పుడు 1826లో యండబో సంధి దరిమిలా భారత్, అప్పటి బర్మా మధ్య సరిహద్దులను బ్రిటన్ గీసినప్పటికీ సీమాంతర సంబంధాలను, విభజిత జాతివర్గాల మధ్య కదలికలను పరిమితం చేసే ఏ ప్రయత్నమైనా ఇబ్బందులు సృష్టిస్తుందని వారు భయపడ్డారు. మణిపూర్, నాగాలాండ్‌లో ఉండే ఎన్ఎస్‌సిఎన్ ఇజాక్‌ముయివా వర్గం సరిహద్దుకు రెండు వైపుల నివసించే నాగాలతో సంబంధం తెంచుతుందనే భావనతో కంచె ప్లాన్‌ను వ్యతిరేకించింది. అదే విధంగా మయన్మార్‌లో ఉండే ఖప్లాంగ్ యుంగ్ ఆంగ్ వర్గం కూడా కంచె నిర్మాణాన్ని వ్యతిరేకిస్తున్నది. భారత్ మయన్మార్ సరిహద్దులో ముళ్ల కంచె ఏర్పాటును మిజోరామ్ ముఖ్యమంత్రి లాల్దుహోమా, నాగాలాండ్ ముఖ్యమంత్రి నైఫియు రియో కూడా వ్యతిరేకిస్తున్నారు. ఆ ప్లాన్ 'ఆమోదయోగ్యం కాదు' అని లాల్దుహోమా అన్నారు.మిజోరామ్, మయన్మార్‌లో నివసిస్తున్న జో సమాజం ప్రజలకు తమ మధ్య ఎటువంటి అడ్డంకీ లేకుండా నివసించే హక్కు ఉందని ఆయన ఉద్ఘాటించారు. భారత్ మయన్మార్ సరిహద్దులో కంచె వేయాలన్న, పొరుగు దేశంతో స్వేచ్ఛా రవాణా వ్యవస్థ (ఎఫ్ఎంఆర్) రద్దు చేయాలన్న కేంద్రం నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ మిజోరామ్ అసెంబ్లీ ఇటీవల ఒక తీర్మానం ఆమోదించింది.కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ఆచరణాత్మకంగా ఆ సమస్యను పరిశీలించాలి. ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా అది సంబంధితులు అందరినీ సంప్రదించి, విస్తృత స్థాయిలో ఏకాభిప్రాయంతో జరగాలి. నిరంకుశంగా నిర్ణయాన్ని రుద్దడం సంక్షోభాన్ని తీవ్రం చేస్తుంది. భౌగోళిక ప్రాంతాలను విభజించవచ్చు కానీ చారిత్రక జాతి అనుబంధం, వారి సంస్కృతి, సంప్రదాయాలను విభజించరాదన్నది దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం భారత్‌లో ఈ భాగంలోగల, మయన్మార్‌లో వారి పాలనలో నివసించే అన్ని జాతి వర్గాలను చర్చల్లో భాగస్వాములను చేయాలి.

# వేరీజు సజ్జల భార్గవ్

విజయవాడ-సూర్య వాస్తవం



వైసీపీ హయాంలో చక్రం తిప్పిన యువనేత.. నేడు అజ్ఞాతంలో ఉన్నారు. ఎప్పుడు.. ఎక్కడ.. అరెస్టు చేస్తారో తెలియక చీకటిరాజ్యంలో గడుపుతున్నారు. ఇంత గొప్పగా ఇంట్రడక్షన్ చెప్పిన వ్యక్తికి ఆ పరిస్థితి ఎలా వచ్చిందంటారా? అయితే ఈ స్టోరీ చూడాల్సిందే. సోషల్ మీడియా రాజ్యమేలు తున్న రోజులివి. పెరిగిన టెక్నాలజీని ఉపయోగించుకుని.. ఉన్నది లేనట్లు.. లేనిది ఉన్నట్లుగా చెప్పే పరిస్థితులు వచ్చేశాయి. దీన్ని రాజకీయాల్లోనూ ప్రయోగిస్తున్న కొందరు లబ్ధి పొందుతుంటే.. మరికొందరు తమ అడ్రస్ కూడా గల్లంతైన సందర్భాలు కోకొల్లలు. అలాంటి కోవకే చెందుతారు సజ్జల భార్గవ్. వైసీపీ సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్‌గా ఉండి.. పార్టీ కోసం సోషల్ మీడియాలో ఇష్టానుసారంగా రాతలు రాయించారనే అభియోగం ఆయనపై ఉంది. అయితే.. కూటమి సర్కారు అధికారంలోకి వచ్చాక.. భార్గవ్ ఆచూకీ గల్లంతు అయ్యింది. నాడు.. ఓ వెలుగు వెలిగిన యువనేత.. ఇప్పుడు ఎక్కడ ఉన్నారంటూ నెటిజన్లు తెగ ప్రశ్నలేసేస్తున్నారు. సోషల్ మీడియాను ఓ ఆటాడుకున్న భార్గవ్.. అజ్ఞాతంలోంచి ఎప్పుడు వస్తారా అనే చర్చ.. ఏపీ వ్యాప్తంగా సాగుతోందట.సజ్జల భార్గవ్? సజ్జల రామకృష్ణారెడ్డి కుమారుడు. గత ప్రభుత్వ హయంలో తండ్రి? సకలశాఖల మంత్రిగా అన్నీ తానై వ్యవహరించగా.. కొడుకు భార్గవ్.. సోషల్ మీడియాకు ఇన్‌ఛార్జ్‌గా ఉండి.. ప్రత్యర్థి పార్టీలతో ఉన్నవి లేనట్లు.. లేనివి ఉన్నట్లుగా ప్రచారాలు చేయించారట. రాజకీయంలో వైసీపీకి లబ్ధి చేకూరేలా చేస్తూ టీడీపీ, జనసేన పార్టీలకు వ్యతిరేకంగా.. తన టీమ్‌తో పోస్టులు పెట్టిస్తూ.. ప్రత్యర్థి పార్టీలను ఇరకాటంలో పెట్టించటంలో సక్సెస్ అయ్యారనే వాదనలు ఉన్నాయి. ఓ రకంగా భార్గవ్ అండ్ టీమ్? వైసీపీ అధికారంలోకి రావటం కోసం చేయని పనంటూ లేదనేది రాజకీయ వర్గాల్లోనూ వినిపించే మాట. ఆనాడు తాము చెప్పిందే నిజం? రాసిందే వార్త అన్నట్లుగా వ్యవహరించిన భార్గవ్.. ప్రస్తుతం ఎక్కడ ఉన్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది.ఐదేళ్లకు పైగా.. వైఎస్సార్సీపీలో చిన్నా పెద్దా తేడా లేకుండా ప్రతి ఒక్కరూ.. సజ్జల భార్గవ్ మాట వినాల్సిన పరిస్థితి ఉందంటేనే అర్థం చేసుకోవచ్చు. అతని పవర్ ఏంటనేది. అతను పోస్ట్ చేసిందే వైసీపీకి రాజముద్ర. వన్ మ్యాన్ షోగా అంతా తానే వ్యవహరించి.. ఫ్యాన్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చాడనే వాదనలు ఉన్నాయి. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉండగానూ.. ప్రత్యర్థులపై తనదైన శైలిలో ఆరోపణలు, అభాండాలు వేస్తూ? ఇరకాటంలో పెట్టడంతో భార్గవ్ సక్సెస్ అయ్యారట. తండ్రి కెమెరా ముందుకు వచ్చి.. అన్నీ తానై వ్యవహరించగా? కొడుకు మాత్రం తెర వెనుక ఉంటూ జగన్ పార్టీకి మేలు చేకూర్చారన్నది జగమెరిగిన సత్యంగా తెలుస్తోంది.నాడు వైసీపీ అధికారంలో ఉండగా ఇష్టానుసారంగా వ్యవహరించి.. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ పై అసభ్యకర పోస్టులు పెట్టించారంటూ భార్గవ్‌పై అభియోగాలున్నాయి. అంతేకాదు.. జగన్‌ను వ్యతిరేకించిన షర్మిలను కూడా వదలిపెట్టలేదట. ఆమెపైనా సోషల్‌మీడియా వేదికగా.. ఇష్టానుసారంగా పోస్టులు పెట్టించి.. ఆమె ఇమేజ్‌ను.. డ్యామేజ్ చేసేందుకు వందశాతం పని చేశారనే ఆరోపణలు ఉన్నాయి. ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ.. కూటమిగా ఏర్పడటం.. జనాల్లోనూ వైసీపీపై వ్యతిరేకత రావటంతో గత ఎన్నికల్లో ఫ్యాన్ పార్టీ.. కేవలం 11 సీట్లకే పరిమితం అయ్యింది.ఆ ఓటమిలో.. తండ్రీ కొడుకులదే ఎక్కువ పాత్ర అనే ఆరోపణలూ బలంగా వినిపించాయి. వీరిద్దరూ లేకుంటే.. జగన్ మరోసారి సీఎం అయ్యేవారని.. సొంత పార్టీలోనే గుసగుసలు వినిపించాయట. ప్రతిపక్షాలను ఇరకాటంలో పెట్టేందుకు.. స్త్రీ, పురుష బేధం లేకుండా.. ఇష్టానుసారంగా పోస్టులు పెట్టడమే వైసీపీకి ఇబ్బందిగా మారిందనేది రాజకీయవర్గాల్లోనూ మార్మోగిన మాట. ఈ విషయంలో కొందరు సొంత పార్టీ నేతలే.. సజ్జల భార్గవ్ తీరుపై.. అధినేత జగన్‌కు ఫిర్యాదులు కూడా చేశారట. అయినా.. ఆయన పట్టించుకోకపోవటంతో.. పార్టీ డ్యామేజ్ అయ్యిందని.. తాము చెప్పినప్పుడు వింటే ఇలాంటి పరిస్థితి వచ్చేది కాదనేది సొంత పార్టీ నేతలే చర్చించుకుంటున్నారట. జరగాల్సిన నష్టం జరిగింది. వైనాట్ 175 నినాదంతో ఎన్నికలకు వెళ్లిన జగన్..11 సీట్లకు పరిమితం అయ్యారు. ఇప్పుడు మాత్రం వినిపిస్తున్న మాట ఒకటే? వేరీజ్ సజ్జల భార్గవ్.కొత్త ప్రభుత్వం ఏర్పడి.. ఐదు నెలలు కావొస్తున్నా?భార్గవ్ రెడ్డి ఆచూకీ మాత్రం లభ్యం కాలేదు. ంఖ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పేరుతో? నిధులు విడుదల చేసి.. ఆ డబ్బుతో జూఖీఅఖ సోషల్ మీడియా విభాగానికి మళ్లించారన్నది సజ్జల భార్గవ్‌పై ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్న ఆరోపణ. దీనిపై ఇప్పటికే విచారణ మొదలైంది. కానీ..సజ్జల భార్గవ్ ఆచూకీ మాత్రం తెలియటం లేదు. సోషల్ మీడియా పేరుతో ఇటు ప్రభుత్వ.. ఇటు వైసీపీ నుంచి కోట్ల నిధులు వసూలు చేసినట్లు భార్గవ్ రెడ్డి పై ఆరోపణలు ఉన్నాయి. దీనిపై విచారణ జరగాల్సి ఉండగా?భార్గవ్ కోసం పోలీసులు జల్లెడ పట్టారు. దేశ, విదేశాల్లోనూ తీవ్రంగా గాలిస్తున్నా.. భార్గవ్ ఆచూకీ మాత్రం లభ్యం కావటం లేదు. ఎన్ని రోజులు దాక్కున్నా.. ఏదో ఒకరోజు బయటకు రావాల్సిందే అనేది కూటమి నేతల మాటగా తెలుస్తోంది. సో.. ఇప్పుడు ఏపీ వ్యాప్తంగా వినిపిస్తున్నది ఒకటే. వేరీజ్ సజ్జల భార్గవ్.

### భారత దేశపు ఉక్కు మనిషి

# సర్దార్ వల్లభాయ్ పటేల్

## -నేడు ఏక్తా దివస్... సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతి

భారత దేశపు ఉక్కు మనిషి గా పేరుగాంచిన సర్దార్ వల్లభ్ భాయి పటేల్ జవేరిభాయ్, లాడ్ బాయి దంపతులకు 1875, అక్టోబరు 31న గుజరాత్‌లోని నాడియార్‌లో జన్మించాడు. ఇతను ప్రముఖ స్వాతంత్ర యోధుడిగానే కాకుండా స్వాతంత్రానంతరం సంస్థానాలు భారతదేశములో విలీనం కావడానికి గట్టి కృషిచేసి సపలుడైన ప్రముఖుడిగా పేరుపొందారు. హైదరాబాదు, జునాగఢ్ లాంటి సంస్థానాలు భారతదేశములో విలీనం చేసిన ఘనత ఇతనికే దక్కుతుంది. ఇంగ్లాండులో బారిష్టరు పట్టా పుచ్చుకొని స్వదేశానికి తిరిగివచ్చి దేశంలో జరుగుతున్న జాతీయోధ్యమానికి ఆకర్షితుడై బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా మహాత్మాగాంధీ నేతృత్వంలో కొనసాగుతున్న స్వాతంత్ర్యోద్యమంలో పాలుపంచుకున్నాడు. బార్డోలిలో జరిగిన సత్యాగ్రహానికి నాయకత్వం వహించి విజయవంతం చేయడమే కాకుండా తాను దేశప్రజల దృష్టిని ఆకర్షించాడు. బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా స్వాతంత్ర్య ఉద్యమంలోనే కాకుండా దేశప్రజల సంక్షేమం కోసం అనేక సాంఘిక ఉద్యమాలను చేపట్టాడు. 1931లో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ మహాసభకు అధ్యక్షత వహించాడు. భారత రాజ్యాంగం రచనలో ప్రముఖ పాత్ర వహించాడు. రాజ్యాంగ రచనలో అతిముఖ్యమైన ప్రాథమిక హక్కుల కమిటీకి చైర్మెన్‌గా వ్యవహరించాడు. స్వాతంత్రానంతరం జవహార్ లాల్ నెహ్రూ నేతృత్వంలోని కేంద్రమంత్రిమండలిలో హోంశాఖ మంత్రి గానూ, ఉప ప్రధానమంత్రి గానూ బాధ్యతలను నిర్వహించాడు. దేశవిభజన అనంతరం అనేక ప్రాంతాలలో జరిగిన అల్లర్లను చాకచక్యంతో అణచివేశాడు. నెహ్రూ మంత్రిమండలిలో ఉన్ననూ అనేక విషయాలలో నెహ్రూతో విభేధించాడు. నెహ్రూ శాంతికాముకతను కాదని అనేక పర్యాయాలు బలప్రయోగం చేపట్టి సఫలుడైనాడు. కేవలం 40 మాసాలు మాత్రమే



# తహశీల్దార్ మురాషావలి పదవీ విరమణ



**సిద్దవటం - సూర్యవాస్తవం:** సిద్దవటం తహసీల్దార్ మురాషావలి రెవిన్యూ యాత్ర ముగించి పదవీ విరమణ పొందినా ఆయన సేవలు రెవిన్యూ శాఖకు ఎంతో అవసరమని కడప ఆర్డీఓ పి. జాన్ ఇర్విన్ అభిప్రాయపడ్డారు. సిద్దవటం మండలంలోని భాకరాపేట సమీపంలో ఉన్న 11 వ ఏపీఎస్పీ బెటాలియన్ ఆవరణలో ఉన్న కళ్యాణ మండపంలో బుధవారం సిద్దవటం తహసీల్దార్ మురాషావలి పదవీ విరమణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి కడప ఆర్డీఓ పి. జాన్ ఇర్విన్ ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక పనిని ప్రారంభించడం కంటే పనిని పూర్తి చేయడం ఎంతో గొప్ప విషయమన్నారు. తహసీల్దార్ మురాషావలి 40 సంవత్సరాల పాటు ప్రభుత్వానికి సుధీర్ఘ సేవలు అందించి తహసీల్దార్ హోదాలో పదవీ విరమణ పొందడం సంతోషకరంగా ఉందన్నారు. కలలు కనడం కన్నా వాటిని సాకారం చేయడం మిన్న అన్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఆశయాలకు అనుగుణంగా తహసీల్దార్ గా చూడాలన్న ఆయన తండ్రి కలను సాకారం చేయడం అద్భుతమైన విషయమని కొనియాడారు. రెవిన్యూ శాఖలో పనిచేయడం ఆషామాషి విషయం కాదని ఇంతటి గొప్ప శాఖలో సుదీర్ఘ సేవలు అందించడం సంతోషకరమైన విషయమన్నారు. రెవిన్యూ శాఖలో పని ఒత్తిడి ఎక్కువగా ఉంటుందని ఇంతటి ఒత్తిడిలో కూడా కోపాన్ని ప్రదర్శించకుండా చెప్పిన పనిని నిబద్ధతతో సకాలంలో చేసి పెట్టారన్నారు. రెవిన్యూ శాఖలో పని ఒత్తిడి ఉన్నప్పటికీ కుటుంబానికి కూడా ప్రాధాన్యత ఇచ్చి పిల్లలను ప్రయోజకులుగా తీర్చిదిద్దిన ఆయన ప్రవర్తన తీరు తనను ఎంతో ఆకట్టుకుందన్నారు. రెవిన్యూ శాఖ ఆయన సేవలను ఎప్పుడు గుర్తుంచుకుంటుందని ఆయన అనుభవం, సేవలను వినియోగించుకుంటామన్నారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులు, సిబ్బంది ఎవరైనా వారి పనుల కోసం రెవిన్యూ కార్యాలయానికి వస్తే మొదటి ప్రాధాన్యత ఇచ్చి పనులు చేయాలని ఆర్డీఓ రెవిన్యూ సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు.

**తండ్రి కలతోనే తహసీల్దార్ అయ్యా మురాషావలి:** తండ్రి కలతోనే తాను తహసీల్దార్ అయ్యానని పదవీ విరమణ పొందిన తహసీల్దార్ మురాషావలి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1984 లో న్యాయశాఖలో కాపీయిస్టు గా విధుల్లో చేరి, 1985-90 వరకు జిల్లా కోర్టులో బెంచ్ టైపిస్ట్ గా పని చేయడం జరిగిందన్నారు. తన తండ్రి కలెక్టర్ డ్రైవర్ గా పనిచేశారని తనను తహసీల్దార్ గా చూడాలన్న తండ్రి కోరికను తాను తీర్చానని అయితే తండ్రి మన మధ్యలో లేదని చెప్తూ భావోద్వేకానికి గురయ్యారు. తండ్రి కోరికను తీర్చడం సంతోషకరంగా ఉందని ఆయన పేర్కొన్నారు. అనంతరం కడప, కమలాపురం, చెన్నూరు, ఒంటిమిట్ట తహసీల్దార్లు, సిద్దవటం డిప్యూటీ తహసీల్దార్ మాధవిలత విద్యుత్ శాఖ ఏఈ జయచంద్ర లు ప్రసంగించారు. అనంతరం ఆర్డీఓ జాన్ ఇర్విన్, కడప డివిజన్ తహసీల్దార్లు, సిద్దవటం రెవిన్యూ శాఖ సిబ్బంది శాలువా, పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కార్యాలయ ఏఓ పవార్ శంకర్రావు, కడప ప్రముఖ ఆడిటర్ సయ్యద్ అజీజ్ ఖాద్రి, కడప డివిజన్ తహసీల్దార్లు సరస్వతి, ఆవుల వెంకటరమణమ్మ, నారాయణ రెడ్డి, శివరామి రెడ్డి, శ్రీవాణి, సిద్దవటం ఎస్ఐ చిరంజీవి, కడప, సిద్దవటం రేంజర్లు ప్రసాద్, కళావతి, డిప్యూటీ తహసీల్దార్ మాధవిలత, సీనియర్ అసిస్టెంట్ నరసింహ ప్రసాద్ జూనియర్ అసిస్టెంట్ పసుపులేటి శ్రీనివాసులు, వీఆర్వోలు, విఆర్ఏ లు, రెవిన్యూ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి



**దువ్వూరు - సూర్య వాస్తవం:** ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్ పంటల కాలంలో రైతులు పెట్టిన పంటలు అతివృష్టి, అనావృష్టి పరిస్థితుల వల్ల మండలంలో దాదాపు 40 శాతం మంది రైతులు పంటలు పండక నష్టపోయారని ప్రభుత్వ యంత్రాంగం నష్టపోయిన రైతాంగాన్ని గుర్తించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి రైతుల్ని ఆదుకోవాలని రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షులు ఏ.వి.రమణ అన్నారు. బుధవారం రైతు సేవా సమితి దువ్వూరు మండల నాయకులు భీమునిపాడుకు చెందిన రైతు యామయ్య ఆధ్వర్యంలో దువ్వూరు మండల తాహసిల్దార్ అక్బర్ బాషా కు వినతి పత్రం అందజేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షులు ఏవి రమణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పకృతి వైపరీత్యాల వల్ల పంటలు నష్టపోయి ఒక వల్ల బాధపడుతూ ఉంటే ,కష్టనష్టాలు పడి పెద్ద బళ్లారి రకం ఉల్లి పండిస్తే పండిన పంటకు గిట్టుబాటు ధర లేక పంటను కొనే వ్యాపారి లేక రైతు పెట్టిన పెట్టుబడులు కూడా రాక రైతు ఇబ్బంది పడతువుంటే, పాలకులు, ప్రభుత్వాలు రైతుల మొహం చూడకపోవడం చాలా దారుణమని, అలాగే రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఎన్నికల ప్రచారంలో అర్హత కలిగిన ప్రతి రైతుకు ప్రతి సంవత్సరం 20వేల రూపాయలు అందజేస్తామని హామీ ఇచ్చి ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు పూర్తి అవుతున్న ఏ ఒక్క రైతు కూడా రైతు భరోసా డబ్బులు అకౌంట్లో పడలేదని దారుణ విషయం. రైతుల ఎదుర్కొంటున్న పై సమస్యలపై పాలక ప్రభుత్వాలు పార్టీలు చిన్నపాటి మాట కూడా మాట్లాడకపోవడం చాలా దారుణమని రమణ అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే మండల, జిల్లా వ్యాప్తంగా ఉన్న రైతులు, ప్రజా సంఘాలతో కలిసి రైతుల సమస్యల పరిష్కారం కోసం రైతు సేవా సమితి దశల వారి ఆందోళన నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షుడు రమణ తో పాటు జిల్లా సమితి సభ్యులు రామాంజనేయరెడ్డి, భీమునిపాడు యామయ్య,చింతకుంట చిన్న రామస్వామి, ప్రజా సంఘాల నాయకులు అంబేద్కర్ సంఘం నాయకులు అజయ్ బాబు, బీసీ సంఘం సురేష్, ప్రవీణ్, ఏపీ రాష్ట్ర అభివృద్ధి మండలి రాష్ట్ర కన్వీనర్ గంజికుంట నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# దేశం గర్వించదగ్గ శాస్త్రవేత్త ఆచార్య శంకర్



**మైదుకూరు - సూర్య వాస్తవం:** దక్షిణ కొరియా ఫౌండేషన్ 2024 సంవత్సరానికి అత్యుత్తమ విదేశీ పరిశోధనలకు ఇచ్చే బ్రెయిన్ పూల్ ఫెలోషిప్, యోగి వేమన విశ్వవిద్యాలయం మెటీరియల్ సైన్స్ నానో టెక్నాలజీ ఆచార్యులు ఎం వి శంకర కు లభించడం దేశం గర్వించదగ్గ విషయమని విశ్వవిద్యాలయ పాలకమండలి సభ్యులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు. బుధవారం ఆచార్య శంకర్ దక్షిణ కొరియా వెళుతున్న సందర్భంగా వేమన నగర్ లో ఉన్న ఆయన స్వగృహంలో విదేశీయాన వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. తొలుత ఆచార్య శంకర్ కు పుష్పగుచ్ఛం అందజేసి, సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ దక్షిణ కొరియాలో ప్రపంచ ర్యాంకింగ్ సమస్త కొంకుక్ విశ్వవిద్యాలయంలో పనిచేయడానికి ఆయనకు ఆహ్వానం అందిందని, అక్కడ శంకర్ ఒక సంవత్సరం పరిశోధన చేయవలసి ఉంటుందని అన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి కె. ఎస్ వి కృష్ణారావు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఎన్నికైన 81 మంది శాస్త్రవేత్తల్లో శంకర్ ఒకరిని, ఆయన పరిశోధనలను వివిధ శాస్త్రీయ సంస్థలు గుర్తించి గ్రాండ్స్ మంజూరు చేశాయని, గతంలో యూకేలో ఫెలో ఆఫ్ రాయల్ సొసైటీ ఆఫ్ కెమిస్ట్రీ పురస్కారం అందుకున్నారని, గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి,కాలుష్య కారకాల క్షీణత, స్థిరమైన వాతావరణ పరిశోధనల్లో ఆయనకు ప్రత్యేకమైన గుర్తింపు ఉందన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం సహాయ కుల సచివులు పి శివారెడ్డి మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో ఏ అదనపు బాధ్యతను అప్పచెప్పినా ఆయన సమర్థవంతంగా నిర్వహిస్తారన్నారు. రమేష్ మాట్లాడుతూ నా ఆత్మీయ మిత్రుడు ఇంత గొప్ప శాస్త్రవేత్తగా కీర్తి తెచ్చుకోవడం అభినందనీయమన్నారు.

# సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలి



**దువ్వూరు - సూర్య వాస్తవం:** ప్రభుత్వం ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థ ప్రజలకు అందుబాటులో ఉండాలని గ్రామీణ ప్రాంతాలలో సచివాలయాలలో12 మంది ఉద్యోగస్తుల నియమించిన సంగతి తెలిసిందే. ఈ సచివాలయాల్లో ఉద్యోగస్తులు సమయపాలన పాటించి ప్రజలకు ఆవసరమయ్యే సంక్షేమ పథకాలను అందేటట్లు చూడాలని మండల అభివృద్ధి అధికారి సి.రామకృష్ణ పేర్కొన్నారు. మండల కేంద్రమైన దువ్వూరు సచివాలయం1బుధవారం ఎంపీడీవో రామకృష్ణ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన సచివాలయంలోని రికార్డులను పరిశీలించి సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ప్రతిరోజు సమ యపాల పాటించాలని ఉదయం 10 గంటలకు హాజరు కావాలని సాయంత్రం 5 గంటలకు వెళ్లాలని సూచించారు. రోజు బయోమెట్రిక్ వేయాలని కూడా తెలిపారు. సచివాలయ సిబ్బంది తమ శాఖ పని మీద బయటకు వెళ్లే సమయంలో మినిట్ పుస్తకంలో రాసి వెళ్లాలని సూచించారు. ప్రతి సోమవారం ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదుల కార్యక్రమం నిర్వహించాలని, సచివాలయానికి వచ్చిన ప్రజలను వారు వచ్చిన పనులను అడిగి తెలుసుకుని, పంపించాలని సిబ్బందికి ఎంపీడీవో సూచించారు. ప్రభుత్వ పథకాలు అర్హులై ఉండి ఇంకా రానివారు ఉంటే వారికి మంజూరు చేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి సుబ్బారాయుడు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అరుదైన వన్యప్రాణి స్మగ్లింగ్





**కడప - సూర్య వాస్తవం:** అరుదైన వన్య ప్రాణి బెంగాలీ సాలు పెంగోనిన్ (అలుగు) అక్రమ స్మగ్లింగ్ కేసులో 5 మందిని అరెస్టు చేసినట్లు డిస్టిక్ ఫారెస్ట్ అధికారి వినీత్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బద్వేలు అటవీ శాఖ పరిధిలోని బోయెన్ పల్లి బీట్ లోని నక్క కొండ వద్ద అలుగు ను స్మగ్లింగ్ చేయడానికి ప్రయత్నిస్తున్న ఐదు మంది నిందితులను అరెస్టు చేయడం జరిగిందని అన్నారు. ఉదయగిరి రిజర్వ్ ఫారెస్ట్ నుండి అలుగు అక్రమంగా పింగోని అనే ప్రాణిని నిందితులు తీసుకురావడం జరిగిందని డి. ఎఫ్. ఓ వినోద్ కుమార్ తెలిపారు. అలుగు కు విదేశాల్లో మంచి గిరాకి ఉండటంలో బ్లాక్ మార్కెట్ లో అమ్మే ప్రయత్నం చేస్తున్నారని ఈ క్రమంలో అలుగు స్మగ్లింగ్ చేస్తున్న నిందితులను అరెస్టు చేయడం జరిగిందని ఆయన అన్నారు. నిందితుల నుండి వన్య ప్రాణి అలుగు స్వాదీనం చేసుకోవడమే కాకుండా నిందితులు ఉపయోగించిన ఆటో, రెండు బైక్ సీజ్ చేశామని జిల్లా అటవీ శాఖ అధికారి వినీత్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధికారులు బీట్ ఆఫీసర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పక్కా గృహాలను వెంటనే పూర్తి చేయించాలి

### - హౌసింగ్ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజారత్నం



**దువ్వూరు - సూర్య వాస్తవం:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన పేదల పక్కా గృహాలను వెంటనే పూర్తి చేయించాలని జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ రాజారత్నం తెలిపారు. బుధవారం మండల కేంద్రమైన దువ్వూరు సమీపంలోని రాజుపాలెం రెవెన్యూ పొలంలోని కాలనీలో ప్రభుత్వ పక్కాగృహాలను ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజారత్నం పరిశీలించారు. బుధవారం రోజున 6 పక్కా గృహాలకు స్లాప్ వేయడం జరిగిందని మిగతావి కూడా త్వరలో వేయించాలని అధికారులకు ఆయన సూచించారు. మండలంలో పెండింగ్ ఉన్న గృహాలను వెంటనే పూర్తి చేయించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి రామకృష్ణ, హౌసింగ్ డి ఈ గోపాలకృష్ణయ్య, హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, సచివాలయ ఇంజనీర్ అసిస్టెంట్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## వై.ఎస్ జగన్‌ను సన్మానించిన రెడ్యం సోదరులు

### జగన్‌తో పలు విషయాలు చర్చించిన రెడ్యం, సాయినాథ్ శర్మ



**మైదుకూరు - సూర్య వాస్తవం:** మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ సిపీ అధినేత శ్రీ వై.ఎస్ జగన్మోహన్ రెడ్డిని పులివెందులలోని వై.ఎస్ జగన్ క్యాంపు కార్యాలయంలో బుధవారం వైఎస్సార్ సిపీ నేత, ఏపీఎస్ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, కమలాపురం వైఎస్సార్ సిపీ నేత కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ, వైఎస్సార్ సిపీ నేత, కేసీ కెనాల్ ప్రాజెక్ట్ వైస్-చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్ రెడ్డిలు కలిసి పలు రాజకీయ విషయాలపై చర్చించారు. వై.ఎస్ జగన్ కు పట్టు శాలువా కప్పి, ముత్యాల దండ వేసి రెడ్యం సోదరులు ఘనంగా సన్మానించారు. వీరి వెంట వెళ్లిన పలువురు వై.సిపీ శ్రేణులు వై.ఎస్ జగన్ ను కలిశారు.

## రామాలయంలో ఘనంగా పూజలు



**దువ్వూరు - సూర్య వాస్తవం:** మండల పరిధిలోని పుల్లారెడ్డిపేట గ్రామంలో శ్రీ సీతా రామాలయంలో బుధవారం ఉదయం గణపతి హోమం, శివపార్వతులు మరియు శనైశ్చర స్వామికి అభిషేకములు, రుద్రహోమం నిర్వహించారు. సాయంత్రం 4 గంటలకు స్వామి వారి కాశీ యాత్ర మరియు శనైశ్చర స్వామి కళ్యాణం నిర్వహించారు. అలాగే వేదమంత్రాలు పండితులచే హోమం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామంలోని పెద్దలందరూ పాల్గొని విజయవంతం చేశారు.

## జోరుగా ఇసుక తవ్వకాలు



**సిద్దవటం - సూర్యవాస్తవం:** వ్యవసాయ బోర్లు ఉన్నా..పైప్ లైన్ ఉన్నా ఇవేమి పట్టించుకోం..ఇసుక తోడుకోవడమే మాలక్ష్యం. అంతా మా ఇష్టం అన్న రీతిలో జ్యోతిలో ఇసుక తవ్వకాలకు పాల్పడుతున్నట్లు జ్యోతి గ్రామ రైతులు వాపోతున్నారు. గత కొన్ని రోజులుగా పెన్నానదిలో నీరు ప్రవహిస్తున్న విషయం తెలిసిందే. పెన్నా పరివాహక ప్రాంతాల్లో రైతులు పెన్నానదిలో బోర్లను వేసుకుని పైప్ లైన్ ద్వారా తమ పొలాలకు నీటిని సమకూర్చుకుంటారు. పెన్నానదిలో నీరు ఉండడంతో పొలాల గట్టుకు ఆనుకుని ఉన్న ఇసుక తెన్నెలను తరలిస్తుండడంతో పైప్ లైన్ దెబ్బ తింటోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా అధికారులు స్పందించి ఇసుకను అక్రమంగా తరలించే వారిపై చర్యలు తీసుకోవాలని రైతులు పేర్కొంటున్నారు.

## టీడీపీ సభ్యత్వంతో ప్రయోజనాలు



**ప్రొద్దుటూరు – సూర్య వాస్తవం:** 100 రూపాయలతో టిడిపి సభ్యత్వం ప్రయోజనాలు మెండని టిడిపి బిసి నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్ తెలిపారు. బుధవారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచన మేరకు బుధవారం స్థానిక శాసన సభ్యులు నంద్యాల వరదరాజులరెడ్డి సారధ్యంలో తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్ స్థానిక 13వ వార్డు పరిధిలోని సున్నపు బట్టి వీధిలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 100 రూపాయలతో పార్టీ సభ్యత్వం తీసుకున్న వారికి 5లక్షల ప్రమాద భీమా వర్తిస్తుందని, కార్యకర్తల కుటుంబాలకు వారిపిల్లల చదువుకు ఆర్థికసాయం తదితర విషయాలకు పార్టీ అండగా ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో టైలర్ ప్రసాద్, యేసు, పులా బాషా, మైకేల్, రవి మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అగస్త్యేశ్వరాలయంలో మాస శివరాత్రి పర్వదినం



**ప్రొద్దుటూరు – సూర్య వాస్తవం:** శ్రీ ఆగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో బుధవారం మాస శివ రాత్రి మహా పర్వదినం సందర్భంగా ఆలయ ఈఓ కే. రామచంద్రా చార్యులు, ఆలయ చైర్మన్ కొత్త మిద్దె రఘురామి రెడ్డి, పాలక మండలి ఆధ్వర్యంలో అర్చకులు వేద పాఠశాల గురువు వారి శిష్య బృందం ఆధ్వర్యంలో తెల్లవారుజాము నుండి స్వామి వారికి రుద్రాభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చనలు, ఉదయం ఆరు గంటలకు గోపూజ, గణపతి, నవగ్రహ, రుద్ర హెూమాలు, సాయంత్రం స్వామి, అమ్మవార్లకు ఆర్జిత కళ్యాణం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.

## వికాస్ విహార్‌లో అన్నదానం




**ప్రొద్దుటూరు – సూర్య వాస్తవం:** ఏబి భువిక పుట్టినరోజు సందర్భంగా వికసిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో వికాస్ విహార్ దివ్యాంగుల పాఠశాలలో బుధవారం అన్నదానం, దీపావళి సెలబ్రేషన్ భువిక తల్లిదండ్రులు అద్దేపల్లి బాలరాజు భాస్కర్ రాజు, దివ్య నిర్వహించారు. ఇలా పుట్టినరోజులు పెళ్లి రోజులు వృధా చేయకుండా ఇలా దివ్యాంగులకు నిర్వహించడం చాలా గొప్ప విషయం అని శూలం లక్ష్మీదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నరసింహ, వికసిత ఫౌండేషన్ కార్యదర్శి శూలం శివప్రసాద్ యాదవ్ పాల్గొన్నారు.

## ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి



**ప్రొద్దుటూరు – సూర్య వాస్తవం:** ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరని ఎన్జీవో అధ్యక్షులు కే జే రఘురామిరెడ్డి తెలిపారు. మండలంలోని కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పబ్లిక్ హెల్త్ నర్సు గా పనిచేస్తున్న అరుణ కుమారి బుధవారం పదవి విరమణ చేస్తున్న సందర్భంగా ఆయన సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అన్నారు. పదవీ బాధ్యతలు సమర్ధవంతంగా నిర్వహించడం వలన గౌరవం లభిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో కార్యదర్శి రామ సుబ్బయ్య, జాయింట్ సెక్రటరీ రాజశేఖర్, దీప్తి, మరియు హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో విద్యనభ్యసించాలి



**ప్రొద్దుటూరు – సూర్య వాస్తవం:** విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించాలని ఎస్సార్ఐటీ కళాశాల ప్రిన్సిపాల్ పాండురంగన్ రవి సూచించారు. బుధవారం మండల పరిధిలోని లింగాపురం గ్రామంలోని సాయి రాజేశ్వరీ ఇన్సిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ పాండురంగన్ రవి కెరీర్ గైడెన్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో పాటు సమయపాలన పాటిస్తూ, జీవితంలో ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని టెక్నికల్ నాలెడ్జ్, సాఫ్ట్ స్కిల్స్ ను పెంపొందించు కోవాలని వివరించారు. బిటెక్ తర్వాత ఉద్యోగావకాశాలను చేజిక్కించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, కరస్పాండెంట్ వీరకళ్యాణ్ రెడ్డి, కరస్పాండెంట్ వీర కళ్యాణ్ రెడ్డి, హెచ్ఓడిలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# అండగా అందుబాటులో ఉంటా..!

**- సాయినాథ్ శర్మ వర్గీయులకు జగన్ గట్టి భరోసా**



**కమలాపురం – సూర్య వాస్తవం:** వైయస్సార్ పార్టీ పటిష్టత కోసం శక్తి వంచన లేకుండా కృషి చేసిన కమలాపురం నియోజకవర్గంలోని తాను ఎప్పటికీ అండగా ఉండి అందుబాటులో ఉంటానని ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని వైయస్ఆర్సీపీ రాష్ట్ర అధ్యక్షుడు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గట్టి భరోసా ఇచ్చారు. పులివెందులలో బుధవారం ఉదయం వైఎస్ఆర్ సి.పి జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి కడప పార్లమెంటు సభ్యుడు వైయస్ అవినాష్ రెడ్డి, వైయస్సార్ సిపి రాష్ట్ర నాయకులు కాశీ భట్ల సత్య సాయినాథ్ శర్మ రెడ్యం వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో కమలాపురం నియోజకవర్గం లో ఇటీవల అధికార తెలుగుదేశం పార్టీ నాయకులు పెట్టిన పోలీస్ కేసుల వల్ల ఇబ్బందులు ఎదుర్కొన్న సాయినాథ్ శర్మ వర్గీయులను వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రత్యేకంగా పిలిపించి వారితో వ్యక్తిగతంగా మాట్లాడి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ హత్యాయత్నం కిడ్నాప్ తదితర తప్పుడు కేసులు పెట్టి ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తాను గమనిస్తున్నానన్నారు. నాయకులు కార్యకర్తలు ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదన్నారు. మనం నిజాయితీగా ఉన్నప్పటికీ అధికార పార్టీ అన్యాయాలకు అరాచకాలకు పార్టీ కార్యకర్తలు బలైపోతున్నారన్నారు పోలీసులు కూడా న్యాయ అన్యాయాలు ఆలోచించి కేసులు విషయంలో నిర్ణయం తీసుకోవాలన్నారు. కొన్నిచోట్ల అధికార పార్టీ చేతుల్లో పోలీసులు కీలుబొమ్మలుగా మారారన్నారు. తెలుగుదేశం పార్టీలో చివరి సమయంలో వైసీపీలో చేరిన సాయినాథ్ శర్మ వర్గీయులను కమలాపురం నియోజకవర్గంలో అధికార పార్టీ వారు ఇబ్బంది పెట్టడం ఏమాత్రం భావ్యం కాదన్నారు. వైసీపీని తనను నమ్ముకుని తన మీద విశ్వాసంతో పార్టీలోకి వచ్చిన సాయినాథ్ శర్మ వర్గయులందరికీ తాను ఎప్పటికీ అండగా ఉంటానని జగన్ స్పష్టం చేశారు.

# అవినీతి నిర్మూలన అందరి బాధ్యత






**మైదుకూరు – సూర్య వాస్తవం:** కడప జిల్లాలో భారత ప్రభుత్వం మరియు యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నెహ్రూ యువ కేంద్రం, శ్రీ వీర బ్రహ్మేంద్రస్వామి ఆశ్రమం ట్రస్ట్ సంయుక్తంగా అవినీతి నిర్మూలన వారోత్సవాల లో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం మైదుకూరు నియోజకవర్గం లోని ఖాజీపేట మండలంలో ఉన్న సాహిత్య డిగ్రీ కళాశాలలో కళాశాల డైరెక్టర్ సాయిరాంరెడ్డి, ప్రిన్సిపల్ సంజీవరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ టీ. శ్వేత, అవినీతి నిర్మూలనలో యువత కీలక పాత్ర పోషించాల్సిన అవసరంపై మాట్లాడారు. అవినీతిని అరికట్టడంలో యువత ముందుండి పోరాడాలని, సమాజంలో మంచి మార్పుకు దారితీయాలనే ఆశయంతో తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. యువత సమాజంలో అవినీతిని అరికట్టే బాధ్యతను స్వీకరించాలని, నైతిక విలువలను నిలబెట్టుకునే ప్రయత్నం చేయాలని ఆమె కోరారు. జిల్లా యువజన శాఖ అధికారి మణికంఠ మాట్లాడుతూ, సమాజంలో అవినీతి నిరంతరం పెరుగుతున్న నేపథ్యంలో యువత లో జాగ్రత్తగా, చైతన్యంతో ముందుకు సాగాలన్నారు. అవినీతి ఉన్నచోట ప్రశ్నించే ధైర్యం కలిగి ఉండాలని, తప్పు జరుగుతుందన్నపుడు వెనకాడకుండా ప్రశ్నించడమే నిజమైన ధైర్యమని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో శివ శంకర్, తెలుగు లెక్చరర్ భూమిరెడ్డి రవి కళ్యాణ్, పి.నవీన్ కుమార్, జే. విజయ్ కుమార్, మేజేసియన్ వై.హారేరామ్, మాలకొండయ్య, వీర నరేష్, ఉపేంద్ర, సుబ్బారావు తదితరులు పాల్గొని, అవినీతి నిర్మూలనలో సమాజానికి దోహదం చేయాలనే పిలుపునిచ్చారు.

# పంచారామాలకు ప్రత్యేక బస్సులు



**ప్రొద్దుటూరు – సూర్య వాస్తవం:** కార్తీక రెండవ సోమవారం నుండి ప్రొద్దుటూరు డిపో నుండి పంచారామాలకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశామని డిపో మేనేజర్ ఎ మల్లికార్జున రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక ఆర్టీసీ డిపో కార్యాలయం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంతో ప్రసిద్ధి చెందిన పంచారామాలు అని పిలవబడే శివాలయాలు అమరావతి, భీమవరం, ద్రాక్షారామం, పాలకొల్లు, సామర్లకోట లలోని శైవ క్షేత్రాలను సందర్శించేందుకు రెండవ వారం నుండి ప్రతి ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశామన్నారు. అలాగే పంచారామాలతో పాటు పిఠాపురం లోని కుక్కుటేశ్వర స్వామి దేవాలయం కూడా సందర్శించేందుకు భక్తులకు అవకాశం కల్పించామని వివరించారు. గత సంవత్సరంలో కూడా మూడు ప్రత్యేక బస్సులను కార్తీక మాసం సందర్భంగా ఎప్పుడు చేశామని భక్తుల నుండి మంచి ఆదరణ లభించిందని తెలిపారు. అదే స్ఫూర్తితో ఈ సంవత్సరం కార్తీకమాసంలో కూడా భక్తులకు శైవ క్షేత్రాలను దర్శించుకునేందుకు ప్రత్యేక బస్సులు నడుపుచున్నామన్నారు. ఈ బస్సులలో ప్రయాణికులకు ఒక్కొక్కరికి 2700 రూపాయల ఛార్జింగ్ వసూలు చేస్తామన్నారు. అలాగే ప్రొద్దుటూరుకు ప్రక్కల ఉన్న కన్యతీర్థం నయనాలప్ప నందవరం యాగంటి మహానంది లలోని క్షేత్రాలను దర్శించుకునేందుకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశామన్నారు. ఈ బస్సులు ప్రతి సోమవారం ఉదయం 6 గంటలకు బయలుదేరి తిరిగి రాత్రి చేరుకుంటాయన్నారు. ఈ బస్సులలో 500 రూపాయలు ఎక్స్ ప్రెస్ ఛార్జి వసూలు చేస్తామన్నారు. అలాగే మహానంది ఓంకారం శ్రీశైలం లకు కూడా ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశామన్నారు. ఈ బస్సులు ఆదివారం మధ్యాహ్నం బయలుదేరి రాత్రికి శ్రీశైలం చేరుకుంటాయని తెలిపారు. పండుగ సీజన్లలో బెంగళూరుకి మామూలు చార్జులతోనే ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశామని వివరించారు. ప్రొద్దుటూరు పట్టణ, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఆసక్తిగల భక్తులు శైవ క్షేత్రాలు దర్శించు కునేందుకు ముందుగానే తమ సీట్లను బుక్ చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు.

# పారిశుద్ధ్య కార్మికులకు దీపావళి కానుకల పంపిణీ



**ప్రొద్దుటూరు – సూర్య వాస్తవం:** స్థానిక మున్సిపల్ గాంధీ పార్క్ నందు బుధవారం సద్భావన సేవా సంఘం, మన ప్రజా సేవాసమితి ఆధ్వర్యంలో మునిసిపల్ పారిశుద్ధ కార్మికులకు చీరలు లగేజ్ బ్యాగ్ లను ముఖ్య అతిథి కమిషనర్ మల్లికార్జున చేతుల మీదుగా అందజేశారు. అలాగే కమిషనర్ మల్లికార్జున మాట్లాడుతూ మున్సిపల్ పార్కును సుందరంగా ఉంచడానికి, చెత్త ప్లాస్టిక్ బాటిల్లు టీ కప్పులు ఎప్పటికప్పుడు తీసివేసి పరిశుభ్రంగా ఉంచాలని స్వచ్ఛంద సంస్థలు గుర్తించి దీపావళి పండుగ సందర్భంగా వారు ఇచ్చిన కానుకను గుర్తు చేస్తూ మన బాధ్యతలు సక్రమంగా నిర్వహించాలని ఆయన పారిశుద్ధ కార్మికులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మన ప్రజా సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎండి అయూబ్ ఖాన్, సద్భావ సేవ సంఘం గౌరవ అధ్యక్షులు పుల్లారెడ్డి పట్టణ అధ్యక్షులు అల్లా బకాష్, ఉపాధ్యక్షులు లక్ష్మిరెడ్డి, ప్రధాన కార్యదర్శి సుబ్బారావు, సహాయ కార్యదర్శి చంద్రశేఖర్, కింగ్ బాషా, నరసింహా, బీటెక్ బాషా, మహమూద్, యూసుఫ్, ఫారన్, స్వచ్ఛంద సేవా సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

# మైదుకూరులో ఈ - స్టాంపుల కొరత




**మైదుకూరు – సూర్య వాస్తవం:** మైదుకూరులో గత 50రోజుల నుంచి ఈ – స్టాంపుల కొరత ఏర్పడింది. దీంతో ఈ–స్టాంపులు కావాల్సిన వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వం రిజిస్ట్రేషన్లలో ఎలాంటి అవకతవకలు జరగకుండా ఉండేందుకు ఈ–స్టాంపింగ్ను ప్రవేశపెట్టింది. ఈ స్టాంపింగ్ ద్వారా రూ.10, రూ.20, రూ.50, రూ.100ల స్టాంపులను ప్రింటింగ్ చేసి ఇచ్చేవారు. గతంలో స్టాంపులను వారిపేర్ల మీద తీసుకుని వారికి కావాల్సిన విధంగా రాసుకుని అక్రమాలకు పాల్పడుతున్నారనే కారణంగా ఈ–స్టాంపింగ్ను గత ప్రభుత్వం ప్రవేశపెట్టింది. దీంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా రిజిస్ట్రేషన్లు సజావుగా జరిగేవి. కూటమి ప్రభుత్వం వచ్చాక ఎందుకో, ఏమో తెలియదు కానీ గత 50 రోజులుగా ఈ–స్టాంపులు ఇవ్వడం లేదని వినియోగదారులు వాపోతున్నారు. గతంలో స్టాంపు వెండర్స్ ద్వారా, సీఎస్సీ ద్వారా ఈ స్టాంపింగ్ అందజేసేవారు. ప్రస్తుతం ప్రభుత్వం కేవలం స్టాంపు, వెండర్స్, ద్వారానే ఈ స్టాంపింగ్ ఇస్తున్నారు. సీఎస్సీ వారికి స్టాంపులు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నట్లు తెలుస్తోంది. వీటిపై అధికారుల నుంచి ఎలాంటి స్పందన లేకుండా ఉంది. ఇప్పటికైనా మైదుకూరు ప్రాంత ప్రజలకు సజావుగా ఈ–స్టాంపింగ్ అందే విధంగా ఈ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## నవంబర్ 1 న జిల్లా స్థాయిలో

# ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ





**చిత్తూరు - సూర్యా వాస్తవం:** రాష్ట్ర ముఖ్యమంత్ర నారా చంద్రబాబు నాయుడు నవంబర్ 1న రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత గ్యాస్ సిలిండర్ ల పంపిణీ కార్యక్రమాన్ని శ్రీకాకుళం నుండి ప్రారంభించ నుండగా... చిత్తూరు జిల్లా లో జిల్లా ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ,యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి జిల్లా స్థాయిలో పంపిణీ కార్యక్రమాన్ని గుడిపాల మండలం జెడ్పి హై స్కూల్ నుండి లాంఛనంగా ప్రారంభించనున్నారని జిల్లా జాయింట్ కలెక్టర్ జి. విద్యాధరి పేర్కొన్నారు. బుధవారం జిల్లాసచివాలయం లోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్ వద్ద గల సమావేశపు మందిరంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నవంబర్ 1నుండి ప్రారంభం కానున్న "ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం" అమలు కు సంబంధించి గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ జి. విద్యాధరి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం బి పి ఎల్ తెల్ల రేషన్ కార్డు కలిగి ఆధార్ అనుసంధానం చేసుకున్న వినియోగదారులకు ప్రతి ఆర్థిక సంవత్సరానికి మూడు ఉచిత ఎల్ పి జి గ్యాస్ సిలిండర్ ల పంపిణీకి శ్రీకారం చుట్టిందన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మార్చి 31,2025 వరకు ఒక గ్యాస్ రీ ఫిల్లింగ్ కు అవకాశం ఉందని వినియోగదారులు ఆందోళన చెందనవసరం లేదని, ఖాళీ సిలిండర్ ఉన్నప్పుడు 5 నెలల కాలంలో ఎప్పుడైనా గ్యాస్ సిలిండర్ రీ ఫిల్లింగ్ చేసుకోవచ్చన్నారు. గ్యాస్ సిలిండర్ డెలివర్ సమయం లో బిల్లులో ఉన్న నగదును చెల్లించి సిలిండర్ పొందాలని, సిలిండర్ పొందిన రెండు దినములలో సబ్సిడీ నగదును వినియోగదారుని బ్యాంక్ ఖాతాకు జమ చేయబడునని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్య క్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేయడం జరుగుతుందని, జిల్లాలో ఈ కార్య క్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు గ్యాస్ ఏజెన్సీలు పౌరసరఫరాల శాఖతో సమన్వయంతో పని చేయాలన్నారు. జిల్లాలో మొత్తం 5,43,202 తెల్ల రేషన్ కార్డులు కలవని, జిల్లాలో ఇప్పటివరకు దీపం కనెక్షన్స్ 2,44,546 కలవని, ఉజ్వల్ కనెక్షన్స్ 12,268 కలవని, మొత్తం ఎల్పిజి కనెక్షన్స్ 5,80,297 కలవని, 47 ఎల్ పి జి గ్యాస్ ఏజెన్సీలు జిల్లాలో ఉండగా, అందులో ఐఓసీ 27, బిపిసి 9, హెచ్ పి సి 11 కలవన్నారు. ఈ సమావేశంలో డిఎస్ఓ శంకరన్, డిఎం సివిల్ సప్లై బాలకృష్ణ, గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# హోంగార్డులకు హెల్మెట్‌ల వితరణ

**- జిల్లా ఎస్పీ వి.ఎన్.మణికంఠ చందోలు, ఐపీఎస్**



**చిత్తూరు - సూర్యా వాస్తవం:** చిత్తూరు జిల్లా ఎస్పీ మాట్లాడారు "ప్రతీ వ్యక్తి తన ప్రయాణంలో ఎంత జాగ్రత్తగా ఉండాలనే విషయాన్ని మరచిపోకూడదు. రహదారిపై జరిగే ప్రమాదాలు ఒక్క సెకనులోనే ప్రాణాంతక పరిణామాలకు దారి తీస్తాయి. "హెల్మెట్ వాడకం అనేది కేవలం చట్టపరమైన బాధ్యత మాత్రమే కాదు, అది ఒక వ్యక్తిగత రక్షణ చిహ్నం" అని పేర్కొన్నారు. "ప్రయాణించే దూరం చిన్నదైనా, పెద్దదైనా, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి. కొన్ని సెకన్లలో ప్రమాదం జరిగి ప్రాణాలు కోల్పోతే ఆ కుటుంబం ఎంతగా ఆవేదన అనుభవిస్తుందో తెలుసుకోవాలి," అని అన్నారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ వాడుతూ, తమ ప్రాణాలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. "ప్రతీ హెల్మెట్ వాడకం వెనుక ఒక జీవితం ఉందని గుర్తుంచుకోవాలి. ప్రతి ప్రయాణం రక్షణతోనే కొనసాగాలి," అని ఎస్పీ హితవు పలికారు. ప్రతి నెల మన జిల్లాలో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి, వాటిలో చాలామంది తమ అమూల్యమైన ప్రాణాలను కోల్పోతున్నారు. ఈ విషాదకర స్థితిని మార్చేందుకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలి. "మీ ప్రాణాలు మీ చేతుల్లోనే ఉన్నాయి. వాటిని రక్షించుకోవడం మీ బాధ్యత. పబ్లిక్, పోలీసు సిబ్బంది ఎవరైనా హెల్మెట్ ధరించకపోతే జరిమానా విధిస్తామని ఎస్పీ స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత పట్ల అవగాహన పెంపొందించుకోవాలని, వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ వాడకం తప్పనిసరని తెలియజేశారు. ముఖ్యంగా చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని హెచ్చరించారు. వయస్సు తక్కువగా ఉండగా వాహనాలు నడపడం ప్రమాదకరమని, చట్ట విరుద్ధమని స్పష్టం చేశారు. 30 మంది హెూం గార్డ్స్ లకు తన సొంత డబ్బుతో హెల్మెట్ ల వితరణ చేసిన ఎస్.బి. హెడ్ కానిస్టేబుల్ మురళి ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్. అడిషనల్ ఎస్పీ ఆర్.శివనంద కిషోర్, చిత్తూరు డి.ఎస్పీ టి.సాయినాథ్, ఏ.ఆర్. డి.ఎస్పీ మహబూబ్ బాష, పట్టణ ఇన్స్పెక్టర్‌లు, ఆర్.ఐ.లు, ఎస్.ఐ.లు సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని రక్షించే దిశగా

# లిటిల్ రోజ్‌లో దీపావళి సంబరాలు




**చిత్తూరు - సూర్యా వాస్తవం:** వాతావరణ కాలుష్యం, శబ్ద కాలుష్యాన్ని నివారించడానికి జంతువులను, పక్షులను రక్షించడానికి ప్రజల్లో చైతన్యం తీసుకొని రావడానికి స్థానిక గాంధీ రోడ్డు లోని లిటిల్ రోజ్ ఉన్నత పాఠశాల ఈ రోజు ఉదయం తమ పాఠశాల విద్యార్థులతో ముఖ్య మైన వీదులలో ప్లే కార్డుల సహాయం తోను, స్లోగన్లతోనూ ర్యాలీనీ నిర్వహించడం జరిగిందని లిటిల్ రోజ్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ బి. గోపాల కృష్ణమూర్తి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలియ జేశారు. టపాకాయలు పేల్చడం వలన వాతావరణ కాలుష్యం, శబ్ద కాలుష్యంతో పాటు జంతువులకు పక్షులకు హాని కలిగే అవకాశం ఉందన్నారు. అంతేగాక గర్భవతులకు కూడా హాని జరిగే ప్రమాదం ఉందన్నారు. టపాకాయలు పేల్చడం వలన వచ్చే పొగను పీల్చడం ద్వారా ఊపిరి తిత్తులకు హాని జరిగే అవకాశం కూడా ఉందన్నారు. విపరీతమైన శబ్దం వలన వయో వృద్ధులకు గుండె పోటు వచ్చే అవకాశం ఉందన్నారు. కావున వీలైనంత వరకు టపాకాయలు కాల్చడం మంచిది కాదన్నారు. ప్రతి ఒక్కరు మట్టి దీపాలను వెలిగించి దీపావళిని సంతోషంగా జరుపు కొని ప్రకృతిని కాపాడాలన్నారు. అప్పుడు ప్రకృతి కూడా మనకు పూర్తిగా సహకరిస్తుందన్నారు. లిటిల్ రోజ్ కిడ్స్ ప్యారడైజ్ లో చిన్నారులకు వీటిని గురించి అవగాహన కల్పించడానికి వినూతనంగా టపాకాయలతో కాకుండా మట్టి దీపాలను స్వయంగా తయారుచేసి వెలిగించి, వాటి విశిష్టతను గురించి వివరించడం జరిగిందన్నారు. ఈ కార్య క్రమంలో పాఠశాల డైరెక్టరు రాధిక, లోహిత్, పవిత్ర, అకడమిక్ ఇన్చార్జి దుర్గాశ్రీ, అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారన్నారు. డాక్టర్ బి. గోపాల కృష్ణమూర్తి కరెస్పాండెంట్ తదితరులు పాల్గొన్నారు.

# సలహాలు ఇస్తే తీసుకుంటా..!

**- చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**



**చిత్తూరు - సూర్యా వాస్తవం:** చిత్తూరు అభివృద్ధికి సహకరించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నాగరాజు కోరారు. ఈ మేరకు స్థానిక ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ను కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంలో సీపీఎం నాగరాజు మాట్లాడుతూ ఇంతవరకు వచ్చిన ఎమ్మెల్యేలు ఏ వక్కరు ఓపికగా మా వినతులను పట్టించుకోకపోగా అసలు చదవలేదు గాని టీడీపీ చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ దాదాపు అర్థగంట మా వినతులు పూర్తిగా చదివి న్యాయం చేస్తాను అని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 31 అంశాలతో కూడిన వినతి పత్రాలు తనకు ఇచ్చారని చెప్పారు. ఇందులో 70% పనులు ప్రారంభంలో ఉన్నాయని చెప్పారు. అభివృద్ధికి సలహాలు సూచనలు ఇవ్వడం సంతోషమన్నారు. పార్టీలకు అతీతంగా ఇచ్చే సలహాలు తప్పకుండా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ప్రేమ తో ఎమ్మెల్యే ను కలవడానికి వచ్చిన పాత్రికేయ బృందాన్నీ అంతకంటే ప్రేమ గా గురజాల జగన్ మోహన్ ఆహ్వానిస్తూ దీపావళి శుభాకాంక్షలు తెలియజేసారు. ప్రతి ప్రెస్ సభ్యునికి ప్రేమతో టపాకాయల బాక్స్ తో పాటు స్వీట్స్ పంచిపెట్టారు.

## ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ

**- జిల్లాలో 2,68,820 మందికి సుమారు రూ.113.43 కోట్లు**

**- జిల్లా కలెక్టర్**



**చిత్తూరు - సూర్యా వాస్తవం:** నవంబర్ నెలకు సంబంధించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లు లబ్ధి దారుల ఇంటి వద్ద కే సచివాలయ సిబ్బంది ద్వారా నవంబర్ 1 వ తేదీన పెన్షన్ లు పంపిణీ చేయడం జరుగు తుందని, జిల్లాలో 2,68,820 మందికి సుమారు రూ.113.43 కోట్లు పంపిణీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 1 వ తేదీ శుక్రవారం ఉ.6 గంటల నుండి లబ్ధి దారుల ఇంటి వద్దకు సచివాలయ సిబ్బంది వచ్చి పంపిణీ చేస్తారని, నవంబరు ఒకటవ తేదీ ఇండ్ల వద్ద అందుబాటులో లేని వారికి రెండవ తేదీ మాత్రమే పింఛన్లు పంపిణీ జరుగుతుందన్నారు. లబ్ధిదారులు అందరూ నవంబర్ 1 వ తేదీన తమ ఇంటి వద్దనే ఉండి పెన్షన్ తీసుకోవాలని,లేని పక్షంలో 2 వ తేదీన తప్పక అందుబాటు లో ఉండి పెన్షన్ తీసు కోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటన లో తెలిపారు.

## వక్తృత్వ, వ్యాసరచన పోటీల విజేతలకు క్యాష్ రివార్డ్ అందించిన ఎస్పీ



**చిత్తూరు - సూర్యా వాస్తవం:** పోల అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో బాగంగా అక్టోబర్ నెల 26 వ తేదీన పోలీస్ పిల్లలు, విద్యార్థు, పోలీసులకు నిర్వహించిన వక్తృత్వ, వ్యాసరచన పోటీల విజేతలకు ఈరోజు క్యాష్ రివార్డ్ అందచేసిన జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు, ఐ.పి.ఎస్. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా చిత్తూరు జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు, ఐపీఎస్ వారి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్ పరిధిలో విద్యార్థినీ విద్యార్థులతో మరియు పోలీస్ కుటుంబాల యొక్క పిల్లలతో, పోలీస్ ఉద్యోగులతో వ్యాసరచన పోటీలు, వకృత (ఉపన్యాసం) పోటీలు సైబర్ నేరాల నివారణలో యువత పాత్ర, ప్రస్తుత వాతావరణంలో పోలీసులకు సవాళ్లు అనే అంశాలపై పోటీలను ఈ నెల 26వ తేదీన చిత్తూరు పోలీస్ గెస్ట్ హౌస్‌లో గల కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహించినారు. ఈ పోటీల్లో విద్యార్థులు, పోలీసులు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభ కనబరిచారు. దీనిలో విజయం సాధించిన విద్యార్థులకు, పోలీస్ కుటుంబాల యొక్క పిల్లలకు, పోలీస్ ఉద్యోగులకు ప్రథమ బహుమతిగా 5,000/- రూ.లు. ద్వితీయ బహుమతిగా 3,000/- రూ.లు, తృతీయ బహుమతిగా 2,000/- రూ.లను జిల్లా ఎస్పి జిల్లా పోలీస్ కార్యాలయములోని కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రధానం చేసారు.

## సైబర్ క్రైమ్ వ్యాసరచన పోటీలలో సెయింట్ మేరీ మొదటి స్థానం



**బంగారుపాళ్యం - సూర్య వాస్తవం:** చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం సెయింట్ మేరీ స్కూల్‌లో సైబర్ క్రైమ్ వ్యాసరచన పోటీలలో అక్టోబర్ 24 వ తేదీ పాఠశాలలో చదువుతున్న పిల్లలందరికీ పోటీలు నిర్వహించిన కారణంగా, ఇంగ్లీష్ మీడియం 10 వ తరగతి చదువుతున్నటువంటి జిమేహ జబీన్ మండల స్థాయిలో మొదటి బహుమతి గెలుచుకున్నది. జిల్లా స్థాయిలో జరిగిన సైబర్ క్రైమ్ సంబంధించి వ్యాసరచన పోటీల్లో రెండవ బహుమతి గెలుచుకున్నది. చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు ఆదేశాల మేరకు బంగారు పాల్యం మండల పోలీస్ యాజమాన్యం సిఐ కే శ్రీనివాసులు ఆధ్వర్యంలో వీరిని బుధవారం అభినందించారు. కార్యక్రమంలో బంగారుపాలెం మండల సిఐ కే.శ్రీనివాసులు, మండల ఎంఈఓ నాగేశ్వరరావు ఎంఈఓ 2 రమేష్ బాబు సెయింట్ మేరీ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ అన్నిల్ల, కరస్పాండెంట్ సిస్టర్ పాఠశాల ఉపాధ్యాయుల బృందం ప్రత్యేకించి అభినందించడం జరిగింది.

## తితిదే సభ్యుడిగా వైద్యం శాంతారాం



**కుప్పం - సూర్య వాస్తవం:** తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి నియామకంలో కుప్పం మండలం వసనాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత వైద్యం శాంతరంకు బోర్డు సభ్యుడుగా చోటు దక్కింది. ఒక సామాన్య కార్యకర్తకు ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తిరుమల తిరుపతి దేవస్థానం ఆలయ పాలకమండలి సభ్యుడిగా చోటు కల్పించడంపై కుప్పం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు ఆయనను అభినందించారు. తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడి పనిచేసిన నిజమైన కార్యకర్తలకు గుర్తింపు లభిస్తుందనడానికి వైద్యం శాంతారాం ఒక ఉదాహరణ అని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ తెలుగుదేశం పార్టీ విస్తరణ కమిటీ సభ్యుడు డాక్టర్ బి.ఆర్ సురేష్ బాబు, డాక్టర్ వెంకటేష్, మున్సిపల్ కౌన్సిలర్లు దామోదర్, జాకీర్, కుప్పం నియోజకవర్గ పరిధిలోని తెలుగుదేశం పార్టీ నేతలు ఆయనను తితిదే పాలకమండలి సభ్యుడిగా నియమింపబడిన సందర్భంగా అభినందించారు.

## ఐఎంఎం ఆర్గనైజేషన్ మహిళా కమిటీ ఎన్నిక



**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం:** అనంతపురం పట్టణం లో స్థానిక ఆరవ రోడ్డులో ఐ ఎం ఎం ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మహబూబ్ బాషా ఆధ్వర్యంలో ముస్లిం మైనారిటీ మహిళ కమిటీ నీ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఐ ఎం ఎం మహబూబ్ భాష మాట్లాడుతూ మహిళా సమస్యల పరిష్కరించే విధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి పేద ముస్లింలకు అందే విధంగా పని చేయాలని ఆయన కోరారు.

## ప్రజల రక్షణే.. పోలీసుల కర్తవ్యం




**మదనపల్లె క్రైమ్ – సూర్యా వాస్తవం:** ప్రజల రక్షణే.. పోలీసుల ప్రథమ కర్తవ్యమని మదనపల్లె డివిస్పీ కొండయ్యనాయుడు నాయుడు పేర్కొన్నారు. పోలీసు అమర వీరుల సంస్మరణ ముగింపు దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం మదనపల్లె పట్టణంలోని జడ్పీ ఉన్నత పాఠశాల నుండి పట్టణంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని సిఐలు, ఎస్సైలు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డివిస్పీ మాట్లాడుతూ దేశం లోపల ప్రజల మాన, ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి విధులు నిర్వహిస్తున్న ఏకైక శాఖ పోలీసు శాఖ అని అన్నారు. ప్రజల సేవలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమర వీరులను స్మరించు కోవడానికి ప్రతి ఏడాది నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. సేవలను స్మరించుకుంటూ క్యాండిల్ ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు.

## ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్ కు తీవ్ర గాయాలు



**మదనపల్లె క్రైమ్ – సూర్య వాస్తవం:** పొలంలో దుక్కి దున్నడానికి వెళుతున్న ట్రాక్టర్ ఊరికి సమీపంలో బోల్తాపడి డ్రైవర్ తీవ్రంగా గాయపడినట్లు తంబళ్లపల్లె ఎస్సై లోకేష్ రెడ్డి తెలిపారు. మండలంలోని పంచాలమర్రికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ ఎంమల్లికార్జున(25) ఊరికి సమీపంలోని పొలంలో దుక్కి దున్నాలని ట్రాక్టర్ తీసుకొని బుధవారం వెళుతుండగా, మలుపు వద్ద ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కాళ్లు, చేతులు విరిగిగి తీవ్రంగా గాయపడ్డ బాదితుణ్ణి వెంటనే స్థానిక జిల్లా అస్పత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి మెరుగైన వైద్యం అందించినా ఆరోగ్యం కుదుట పడలేదు. దీంతో వెంటనే కుటుంబీకులు తిరుపతి రుయా ఆస్పత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## అతిగా మద్యం తాగి గుర్తు తెలియని వ్యక్తి మృతి



**మదనపల్లె క్రైమ్ – సూర్య వాస్తవం:** అతిగా మద్యం తాగి మదనపల్లె లో ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం రాత్రి రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగు చూసింది. ఇందుకు సంబంధించి రెండవ పట్టణ సీఐ రామచంద్ర తెలిపిన వివరాల మేరకు.. స్థానిక సీటిఎం రోడ్డు లోని మీ–సేవ కార్యాలయం సమీపంలో రోడ్డు పక్కన ఓ గుర్తు తెలియని వ్యక్తి అతిగా మద్యం సేవించి బోర్లా పడి అక్కడే ప్రాణాలు వదిలాడు. సమాచారం అందుకున్న సీఐ రామచంద్ర సిబ్బందితో వెళ్లి ఘటన స్థలాన్ని పరిశీలించి, మృతదేహానికి పంచనామ అనంతరం జిల్లా ఆస్పత్రి లోని మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఉరి వేసుకుని మహిళ ఆత్మహత్యాయత్నం



**మదనపల్లె క్రైమ్ – సూర్య వాస్తవం:** కుటుంబ కలహాలతో ఓ మహిళ ఉరి వేసుకుని ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డట్లు గుర్రంకొండ ఎస్ఐ మధురామ చంద్రుడు తెలిపారు. ఎల్లుట్ల గ్రామం, పసలవాండ్లపల్లెకు చెందిన మంగన్న భార్య సునీత (50) భర్తతో గొడవపడి తీవ్ర మనస్థాపం చెందింది. ఈ క్రమంలో ఆమె ఇంట్లోనే చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. కుటుంబీకులు గమనించి బాదితురాలిని వెంటనే గుర్రం కొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్స అనంతరం ఆమెపరిస్థితి విషమంగా ఉందని అక్కడి నుంచి మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించి వైద్యం అందించారు. ఆస్పత్రి అత్యవసరంభాగం డాక్టర్ల పరీక్షించి ఆమె పరిస్థితి విషమించడంతో అక్కడినుంచి తిరుపతి రుయాకు రెఫర్ చేశారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## కరెంటు షాక్‌తో రైతు మృతి



**మదనపల్లె క్రైమ్ – సూర్య వాస్తవం:** పొలం పనులు చేస్తున్న రైతు కరెంటు షాక్ గురై మృత్యువాత పడ్డ విషాదకర సంఘటన కురబలకోట మండలంలో బుధవారం జరిగింది. ఘటనపై ముదివేడు ఎస్ఐ దిలీప్ కుమార్ తెలిపిన వివరాల మేరకు.. మండలం లోని అంగళ్ళ పంచాయతి, కనసానపల్లికి చెందిన రైతు గాండ్లపెంట రెడ్డప్ప రెడ్డి (44) తన వ్యవసాయ బోరు వద్ద పొలానికి దుక్కి దున్నడానికి వెళ్ళాడు. చెట్టు కొమ్మలు ట్రాక్టర్కు అడ్డంగా ఉండడంతో చెట్టెక్కి కొడవలితో కొమ్మలు నరుకు తుండగా పైనే వెళుతున్న విద్యుత్ వైరు తలకు తగిలి కరెంట్ షాక్ కొట్టి రెడ్డప్ప రెడ్డి కింద పడి అక్కడి కక్కడే దుర్మరణం చెందాడు. మృతుడికి భార్య శకుంతల, పిల్లలు హితీష్ రెడ్డి, రిత్విక్ రెడ్డి లు ఉన్నారు. రెడ్డి అప్ప రెడ్డి మరణ వార్త తెలియగానే మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి చేరుకుని మృతుని కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ దిలీప్ కుమార్ తెలిపారు.

## జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

### - ఎస్పీ పి జగదీష్



**అనంతపురం – సూర్య వాస్తవం:** జిల్లా ప్రజలకు, జిల్లా పోలీసు సిబ్బందికి ఎస్పీ పి. జగదీష్ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ దీపావళి.. చీకట్లను పారదోలి ప్రజల జీవితాల్లో మరిన్ని కాంతులు నింపాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా జరుపుకునే ఈ దీపావళి పర్వదినాన ఆనవాయితీగా వచ్చే బాణ సంచాను సరైన జాగ్రత్తలతో కాల్చాలని. పిల్లల పట్ల తల్లిదండ్రులు మరింత అప్రమత్తంగా ఉండాలని కోరారు.

# ఉమ్మడి అనంత జిల్లాలో ఎస్సైలుగా పదోన్నతులు



**అనంతపురం క్రైం – సూర్య వాస్తవం:** ఏఎస్సైల నుండీ 11 మందికి ఎస్సైలుగా పదోన్నతి కల్పించడం పట్ల జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్ ఎస్ ఐ జాఫర్, సూర్యకుమార్, జిల్లా కమిటీ సభ్యులు సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, శ్రీనివాసుల నాయుడు, శివ ప్రసాద్, లక్ష్మీనారాయణ, ఆనంద్, తేజ్ పాల్, సరోజ, తదితరులు హర్షం వ్యక్తం చేశారు. వీరందరికీ పదోన్నతి కల్పించిన కర్నూలు మరియు అనంతపురం రేంజ్ డి.ఐ.జి లు కోయ ప్రవీణ్, డాక్టర్ షిమోసి .. ప్రత్యేక చొరవ చూపిన ఉమ్మడి జిల్లాల ఎస్పీలు పి.జగదీష్, వి.రత్న కి మరియు ఉమ్మడి జిల్లాల అదనపు ఎస్పీలు డి.వి.రమణమూర్తి, ఆర్ల శ్రీనివాసులకు ... సహకరించిన కర్నూలు, అనంతపురం రేంజ్ కార్యాలయాల మేనేజర్లు ఉమ్మడి అనంతపురం జిల్లాల డిపిఓ సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. పోలీసు ఉన్నతాధికారులు సిబ్బంది సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. ఈ పదోన్నతులు కల్పించడం వల్ల వీరితో పాటు మరో 11 మంది హెడ్ కానిస్టేబుళ్లకి ఏఎస్సైలుగాను... ఇంకో 11 మంది కానిస్టేబుళ్లకు హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతికి అవకాశం కల్పించినట్లయిందని పో.అ.సం ప్రతినిధులు వెల్లడించారు.

**నూతన ఏ.ఆర్ అదనపు ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిసిన జి.పో.అ.సం:** అనంతపురం ఏ.ఆర్ అదనపు ఎస్పీగా నూతన బాధ్యతలు స్వీకరించిన ఇలియాజ్ బాషాను జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ ఎస్ ఐ జాఫర్ , జిల్లా కమిటీ సభ్యులు సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, లక్ష్మీనారాయణ, నాగరాజు, మసూద్ లు ఈరోజు ఆయన ఛేంబర్లో మర్యాదపూర్వకంగా కలిశారు.

# దేశ ఐక్యతకు పటేల్ కృషి



**కడప – సూర్య వాస్తవం:** భారత స్వాతంత్ర్య సమరం లోను అనంతరం దేశ ఐక్యతకు పాటుపడిన వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ గారని ఆయనను నేటి భారతీయ యువత ఆయన లక్షణాలు కలిగి భారత దేశ ఐకమత్యమును ప్రపంచదేశాలను చాటాలని వివేకానంద కాలేజీ కరెస్పాండంట్ డి.ఎస్.ర్ మనోహర్ రెడ్డి తెలిపారు. నెహ్రూ యువ కేంద్ర మరియు జే.బీ.వీ.ఎస్. ది ప్రిజర్వెర్ సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక వివేకానంద మహిళా డిగ్రీ కళాశాలలో ఐక్యత దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన మాదకద్రవ్యాల చిత్రలేఖన పోటీలో విజేతలకు బహుమతులు అందజేసిన ఆయన మాట్లాడుతూ ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ నుంచి ప్రేరణ పొందాలని యువతకు పిలుపునిచ్చారు. వివేకానంద కళాశాల డైరక్టర్ డాక్టరు ఎన్.పి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ..... ఉక్కుమనిషి చేసిన సహస కార్యక్రమలు చేసిన త్యాగాలను స్మరించుకుంటూ దేశం ఐక్యతను అయన చేసిన ఎన్నో మరుపురాని సంఘటనలను గురించి ఉత్తేజపరుస్తూ పటేల్ సంకల్ప బలం గొప్పదని భారత దేశ చరిత్ర లో విలువైన మనిషి అని ఆయనను కొనియాడారు. జే.బీ.వీ.ఎస్. ది ప్రిజర్వెర్ సేవా సమితి వ్యవస్థాపకుడు మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్ అయిన అశోక్ మాట్లాడుతూ జాతీయ ఐక్యత దినోత్సవం రోజు దేశానికి పెనుము పైన మాదక ద్రవ్యాల పైన చిత్రలేఖన పోటీలు పెట్టి విజేతలకు యాజమాన్యం చేతుల మీదుగా బహుమతులు అందజేయడం ఎంతో ఆనందంగా ఉందని, చిత్రలేఖన పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు. కళాశాల నాగమణి, ఎన్.ఎస్.ఎస్ పిఓ. మస్తాన్ బి, సంస్థ సభ్యులు విజయ్, శ్రీకాంత్, సుష్మిత, హర్షిత, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్ఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి



**అనంతపురం – సూర్య వాస్తవం:** ఎస్ ఆర్ ఐ టి ఇంజనీరింగ్ కళాశాలలో బిల్డింగ్ ఫీజుల పేరుతో అదనంగా ప్రతి విద్యార్థితో 10 పది నుంచి 12000/- రూపాయలు వసూలు చేస్తున్నారు. ఈ ఫీజును బ్యాంకు ద్వారా కానీ ఫోన్ పే ద్వారా కానీ వెయ్యకూడదు కండిషన్ ఈ ఫీజు పే చేస్తేనే హాల్ టికెట్ ఫీజు కట్టించుకుంటామని విద్యార్థులకు బెదిరింపులు ఫీజు కట్టిన వెంటనే చిన్న స్లిప్పు లాంటిది ఇచ్చి విద్యార్థుల్ని మభ్యపెడుతున్నటువంటి పరిస్థితి దీనిపై విద్యార్థులు మాట్లాడితే మార్కులు తగ్గిస్తారేమో అని, భయపేడతారేమో అని భయపడుతున్న విద్యార్థులు దీనిపై పి డి ఎస్ యు విద్యార్థి సంఘం ఆరా తీయగా యూనివర్సిటీ నుంచి కానీ ప్రభుత్వం నుంచి కానీ బిల్డింగ్ ఇంత పెద్ద మొత్తంలో వసూలు చేయకూడదు కదా మీరే ఎలా వసూలు చేస్తున్నారని అడిగితే ఏవేవో మాటలు చెప్పి మాట దాటవేస్తున్నారు . ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఏ కళాశాల, బిల్డింగ్ ఫీజు పేరుతో డబ్బులు వసూలు చేయకూడదు. ఎందుకంటే ప్రభుత్వం సీటు కేటాయించి ప్రభుత్వం విద్యార్థికి ఫీజు రీయింబర్స్మెంట్ అందించే ఫీజులోనే బిల్డింగ్ ఫీజు కూడా ఇంక్లూడ్ అయి ఉంటుంది. కానీ ఎస్ ఆర్ ఐ టి కళాశాల దానికి విరుద్ధంగా విద్యార్థులతో అదనంగా బిల్డింగ్ ఫీజు పేరుతో ఇతర పేర్లతో ఫీజులు వసూలు చేయడం పిడిఎస్యుగా తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ కళాశాలపై జేఎన్టీయూ వీ సీ విచారణ జరిపి ఎస్ ఆర్ ఐ టి కళాశాలపై చర్యలు తీసుకోవాలని లేకపోతే కచ్చితంగా దీనిపై పిడిఎస్యు విద్యార్థి సంఘం ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి బండారు శంకర్, కమిటీ సభ్యులు, తేజ, సాయి ఉదయ్, ప్రసాద్, పాల్గొన్నారు.

# అవాంఛనీయ ఘటనలకు తావుండకూడదు

### - జిల్లా ఎస్పీ పి.జగదీష్



**అనంతపురం – సూర్య వాస్తవం:** బాణాసంచా విక్రయించ ప్రదేశంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకూడదని తెలిపారు జిల్లా ఎస్పీ పి జగదీష్. పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవడంతో పాటు నిబంధనల మేరకు దుకాణాల నిర్వహణ ఉండాలన్నారు. నగర శివార్లలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన క్రాకర్స్ స్టాల్స్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు జిల్లా ఎస్పీ.దుకాణాల మధ్య దూరం పాటించకపోవడం, తదితర నిబంధనలు సక్రమంగా పాటించని దుకాణాలకు నోటీసులు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు.అనుకోకుండా అగ్ని ప్రమాదం జరిగితే ఎలా ఆర్పివేస్తారో డెమో చేయించిన ఎస్పీ ... అగ్నిమాపకశాఖ అధికారుల ద్వారా ఎలా ఆర్పాలో డెమో చేయించి అవగాహన చేశారు.దీపావళి రోజున ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరిగినా , అత్యవసర సమయంలో ఫైర్ స్టేషన్ డయల్ 101 కు గాని , పోలీసు డయల్ 100 కు గాని లేదా డయల్ 112 గాని సమాచారం అందించాలన్నారు.జిల్లా ఎస్పీతో పాటు అనంతపురం డీఎస్పీ వి.శ్రీనివాసరావు, సి.ఐ లు కనుమూరి సాయినాథ్, ఇతర పోలీస్ అధికారులు, ఫైర్ సిబ్బంది, మున్సిపల్ మరియు రెవెన్యూ అధికారులతో కలసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

# ప్రతిభ చాటిన ఇల్లూరు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు



**గార్లదిన్నె – సూర్య వాస్తవం:** గార్లదిన్నె మండలం, ఇల్లూరు గ్రామం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల నుండి ఆర్ట్ కాంపిటిషన్ నేషనల్ లెవల్ కి 130 మంది విద్యార్థులను ప్రిపేర్ చేయించడం జరిగింది. ఈ కాంపిటిషన్ నందు ప్రతి ఒక విద్యార్థి పార్టిసిపేషన్ సర్టిఫికెట్ పొందడం జరిగింది. ఒక విద్యార్థిని ఆర్ట్ మెరిట్ అవార్డ్ ట్రోఫీ సాధించింది. 10 మంది విద్యార్థులు గోల్డ్ మెడల్ అవార్డ్ సాధించారు. 8 మంది విద్యార్థులు సిల్వర్ మెడల్ అవార్డ్ సాధించారు. నలుగురు విద్యార్థులు బ్రోంజ్ మెడల్ అవార్డ్ సాధించారు. ఒక విద్యార్థిని కన్సోలేషన్ ప్రైజ్ మరియు సర్ప్రైజ్ గిఫ్ట్ సాధించినది ఆర్ట్ కాంపిటిషన్ కి మా పాఠశాల నుండి స్కూల్ అసిస్టెంట్ సోషల్ స్టూడెంట్ పి. అనసూయమ్మ మేడమ్ పాల్గొనడం జరిగింది.

# ఐఎంఎం ఆర్గనైజేషన్ మహిళా కమిటీ ఎన్నిక



**అనంతపురం క్రైం – సూర్య వాస్తవం:** అనంతపురం పట్టణం లో స్థానిక ఆరవ రోడ్డులో ఐ ఎం ఎం ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మహబూబ్ బాషా ఆధ్వర్యంలో ముస్లిం మైనారిటీ మహిళ కమిటీ నీ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఐ ఎం ఎం మహబూబ్ భాష మాట్లాడుతూ మహిళా సమస్యల పరిష్కరించే విధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి పేద ముస్లింలకు అందే విధంగా పని చేయాలని ఆయన కోరారు.

# టీడీపీ సభ్యత్వ నమోదు



**అనంతపురం – సూర్య వాస్తవం:** తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు పునరుద్ధరణ కార్యక్రమంలో భాగంగా అనంతపురం అర్బన్ నియోజకవర్గం ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ ఆధ్వర్యంలో టిడిపి నాయకుడు తెలుగుదేశం పార్టీ మైనార్టీ ప్రధాన కార్యదర్శి దాదు అనంతపురంలోని స్థానిక 42వ డివిజన్ పరిధిలో టిడిపి పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు తెలుగుదేశం పార్టీ నూతన సభ్యత్వ నమోదు పునరుద్ధరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, డివిజన్ నాయకులు సంగా పవన్ కుమార్, కళ్యాణ్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకు ప్రతిఒక్కరూ పోలీసులకు సహకరించాలి



**కర్నూలు (సూర్య వాస్తవం):** సైబర్ నేరాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్. హోల్ సేల్ ట్రేడర్స్ , షాపుల యజమానులు సిసి కెమెరాలు స్వచ్ఛంధంగా అమర్చుకోవాలనీ పిలుపునిచ్చారు. బుధవారం నాడు జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో కర్నూలులోని హోల్ సేల్ ట్రేడర్స్ , కిరాణా మర్చంట్ అసోసియేషన్, క్లాత్ మర్చంట్ అసోసియేషన్, , బంగారు షాపు అసోసియేషన్ల తో జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... సైబర్ నేరాలు, ఉద్యోగాల పేరుతో మోసపోకూడదన్నారు. కర్నూలు పట్టణంలో నేర నియంత్రణకు వ్యాపారస్తులు స్వచ్ఛందగా సిసి కెమెరాలు అమర్చుకోవాలన్నారు. నేరం జరిగన వెంటనే పోలీసులకు సమాచారం అందించి సహకరించాలన్నారు. కర్నూలు పట్టణంలో మరిన్ని సిసి కెమెరాలు అమర్చేందుకు మున్సిపల్ శాఖ సహకారంతో ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. ఎమైనా సమస్యలుంటే డయల్ 100 గాని లేదా డయల్ 112 కు గాని కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. సిబిఐ నుండి నుండి కాల్స్ చేస్తున్నామని, డిజిటల్ అరెస్టు పేరుతో వీడియో కాల్స్ , అనవసర లింకులు క్లిక్ చేయవద్దని, ఓటిపిలు, డ్రగ్స్ కేసులో మీ అబ్బాయి ని కిడ్నాప్ చేస్తున్నామని, కొరియర్ వచ్చిందని , లాటరీ తగిలిందని, పెట్టుబడులు పెట్టండి డబల్ చేస్తామని, అపరిచితుల నుండి వచ్చే వాట్సాప్ కాల్స్ చేస్తూ , వీడియో కాల్స్ చేస్తూ అమాయకులైన ప్రజలను సైబర్ నేర గాళ్ళు సైబర్ నేరాలకు గురిచేస్తున్నారన్నారు. జాగ్రత్తగా ఉండాలన్నారు. సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని తెలిసిన బంధువులకు కూడా తెలియజేయాలన్నారు. అవగాహన చేయాలన్నారు. సైబర్ నేరం బారిన పడితే వెంటనే ఒక గంట లోపే 1930 కి సమాచారం అందించాలన్నారు. సైబర్ క్రైమ్ పోర్టల్ లో www.cybercrime.gov.in ఫిర్యాదు చేయాలన్నారు. మైనర్లు బైక్ లు నడపడం, ట్రిపుల్ రైడింగ్, ట్రాఫిక్ సమస్యలు, పాతబస్తీ లో ఒన్ వే రూట్, పార్కింగ్ వంటి విషయాల గురించి వ్యాపారస్తులు ఈ సమావేశంలో జిల్లా ఎస్పీకి విన్నవించారు. ఈ సమస్యల పై జిల్లా ఎస్పీ గారు స్పందిస్తూ చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సిఐ ప్రసాద్, ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్, కమాండ్ కంట్రోల్ సిఐ శివశంకర్ , స్పెషల్ బ్రాంచ్ ఎస్సైలు ఖాజావలి, మల్లికార్జున, హనుమంతయ్య, కిరాణం అసోషియేషన్, క్లాత్ మర్చంట్స్ అసోషియేషన్, బంగారు షాపుల అసోషియన్ ల వారు పాల్గొన్నారు.

# ఘనంగా న్యూక్లియస్ వార్షికోత్సవం



**నంద్యాల సూర్య వాస్తవం ప్రతినిధి:** నంద్యాల లోని పద్మావతి నగర్ నందు గల న్యూక్లియర్ జూనియర్ కళాశాల వార్షిక దినోత్సవాన్ని ఆర్ కే ఫంక్షన్ హాల్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం మురళీధర్ రెడ్డి మరియు డైరెక్టర్ వాసుదేవ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసినటువంటి కళాశాల ప్రిన్సిపల్ ఎస్ మురళీధర్ రెడ్డి ప్రారంభ ఉపన్యాసం ఇచ్చారు . ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదవాలని మంచి మార్కులు సాధించి కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకుని రావాలని సూచించారు. 2024 లో జూనియర్ ఎంపీసీ విభాగంలో అత్యధికంగా స్నేహలత రెడ్డి, తస్నీమ్, కార్తీక , అలీనా కాటూన్ , 465 /470మార్కులు జూనియర్ బైపీసీ విభాగంలో మహీన్ 435/440 మార్కులు జూనియర్ సీఈసీ విభాగంలో సాదియా సుల్తానా480/500 మార్కులు సాధించారు అని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఫలితాలలో జిల్లాలోని అత్యుత్తమ మార్కులు సాధించినటువంటి సంస్థ న్యూక్లియస్ జూనియర్ కళాశాల గా పేర్కొన్నారు. మరియు మిగతా టాపర్స్ ని అభినందించారు. కళాశాల డైరెక్టర్ వాసుదేవ రెడ్డి విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కళాశాలకు మంచి ఫలితాలు వచ్చేలా కృషిచేసిన బోధన మరియు బోధ నేతల సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల సలహాదారుడు ఎమ్.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ వార్షికోత్సవ వేడుక నిర్వహణ చాలా మంచి సంప్రదాయమని ఇలాంటి వేడుకలు విద్యార్థుల మధ్య మంచి ఆరోగ్యకరమైన బాంధవ్యాలు ఏర్పరచుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమాల కోసం విద్యార్థులు ఎలా కష్టపడ్డారు అలాగే జాతీయ స్థాయి పరీక్షల కోసం కష్టపడి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో జీ. శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ రాబోయే విద్యా సంవత్సరంలో గత ఫలితాల కంటే అత్యధిక స్థాయిలో ఫలితాలు ఉంటాయని విద్యార్థులు కూడా చక్కటి ప్రణాళికతో కష్టపడుతున్నారని విద్యార్థులను ప్రశంసించారు. ఈ సందర్భంగా ప్రముఖ తెలుగు కవి, శత సన్మాన గ్రహీత , శ్రీ కొప్పుల ప్రసాద్ ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాల సంబరాలు, అంబరాన్ని అంటాయి.

# మెగా రక్తదాన శిబిరం



**డోన్ -సూర్య వాస్తవం:** నంద్యాల జిల్లా పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా డోన్ డీఎస్పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసులు, స్వచ్ఛంద సంస్థలు రక్తదానం శిబిరాన్ని నిర్వహించారు పట్టణంలోని యూనియన్ క్లబ్లో నిర్వహించిన ఈ శిబిరంలో దాదాపుగా 200 మంది పైబడి రక్తాన్నిదానం చేశారు. కార్యక్రమంలో డోన్ సబ్ డివిజన్ సీఐలు ఇంతియాజ్ బాష, రాకేష్, వెంకట్రాంరెడ్డి, వెంకటేశ్వరరావు, ఎస్సై శరత్కుమార్ రెడ్డి, మమత, యువకులు మరియు ప్రజల స్వచ్ఛందంగా వచ్చే రక్త దానం చేశారు.

# సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి



**నంద్యాల సూర్య వాస్తవం ప్రతినిధి:** బనగానపల్లె నియోజకవర్గం అవుకు మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణానికి బుధవారం రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి భూమి పూజ చేశారు. రూ. 60 లక్షల అంచనా వ్యయంతో అవుకు గ్రామంలోని ఎస్సీ కాలనీ సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టినట్లు మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. ఈ సీసీ రోడ్ల పనులను రెండు దశల్లో ప్రారంభించాలని స్థానిక అధికారులకు మంత్రి సూచించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో మమేకమైన మంత్రి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని, ఇంకా ఏదైనా అపరిష్కృత సమస్యలు ఉంటే, వాటిని తన దృష్టికి తీసుకొస్తే త్వరితగతిన పరిష్కరిస్తామని మంత్రి వారికి హామీ ఇచ్చారు.

# జిల్లా ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు

**- జిల్లా మంత్రులు, కలెక్టర్, ప్రజాప్రతినిధులు**



**నంద్యాల-సూర్య వాస్తవం, ప్రతినిధి అక్టోబర్ 30:** చీకటిని పారద్రోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా... భారతీయ సంస్కృతికి ప్రతిబింబంగా... విజయానికి ప్రతీకగా ప్రజలందరూ సమైక్యంగా ఈనెల 31న గురువారం జరుపుకునే దీపావళి పండుగ జిల్లాలోని ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తూ... రాష్ట్ర మైనార్టీ సంక్షేమ, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బిసి జనార్దన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణాలు బుధవారం ఒక ప్రకటన ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, నంద్యాల పార్లమెంట్ సభ్యులు బైరెడ్డి శబరి, ఎంఎల్సీలు, ఎమ్మెల్యేలు కూడ ప్రజలందరూ దీపావళి పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. మతాబులు, చిచ్చుబుడ్లు, కాకరవత్తుల వెలుగులతో జిల్లాలో ప్రతి ఇంట శుభాలు కలగాలని వారు ఆకాంక్షించారు. భారతీయ పురాణాల ప్రకారం లోకకంటకుడైన నరకాసురుడనే రాక్షసుని5 సంహరించిన ఆనందంలో... దుష్టశక్తులపై దైవశక్తి సాధించిన విజయాలకు ప్రతీకగా చెడును త్యజించి మంచిని పెంచాలనే ఉద్దేశంతో ఇంటింటా దివ్య6 వెలుగుల దీపాలను వెలిగిస్తూ ఆనందోత్సాహాల మధ్య ప్రజలందరూ ఈ దీపావళి పండుగ జరుపుకుంటారన్నారు. టపాసులు కాల్చే సమయంలో పిల్లలు, పెద్దలు అందరూ తగు జాగ్రత్తలు పాటిస్తూ ఆనందోత్సాహాలతో దీపావళి పండుగను జరుపుకోవాలని వారు ప్రకటనలో పేర్కొన్నారు.

# దుకాణంలోకి దూసుకొచ్చిన టాంకర్

**- టెంకాయల వ్యాపారి మహిళకు తీవ్ర గాయాలు**




**కోడుమూరు (సూర్య వాస్తవం):** కోడుమూరు పట్టణంలో ఆయిల్ ట్యాంకర్ లారీ దుకాణాల మీదికి దూసుకుపోయిన ఘటన బుధవారం ఉదయం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..కొద్ది కాలంగా మురుగు కాలువపైఐ షెడ్లు వేసుకుని వ్యాపారం వేస్తున్నారు. ఆయిల్ ట్యాంకర్ అదుపు తప్పి దుకాణాల మీదికి దూసుకెళ్లింది. దీంతో టెంకాయలు అమ్ముకుంటూ జీవిస్తున్న మల్లమ్మ అనే మహిళకు తీవ్ర గాయాలు అయ్యాయి. అంతేకాకుండా సమీపంలో ఉన్న పోలీస్ స్టేషన్ బోర్డు దెబ్బతిన్నది.

# రిసెప్షన్‌కు హాజరైన తెలుగుదేశం యువ నాయకుడు గౌతమ్ కుమార్ రెడ్డి



**డోన్ -సూర్య వాస్తవం:** బుధవారం రోజున డోన్ పట్టణంలో షాదీఖానా లో కలందర్ బాషా ఇద్దరు కుమారుల రిసెప్షన్ కు హాజరైన తెలుగుదేశం యువ నాయకులు ధర్మవరం మన్నె గౌతమ్ కుమార్ రెడ్డి మరియు ఫ్రెండ్ సర్కిల్ పాల్గొన్నారు.

# జన్మదిన వేడుకకు హాజరైన జిల్లా అధ్యక్షులు



**గుత్తి – సూర్య వాస్తవం:** అనంతపురం అర్బన్ నియోజకవర్గం, కు చెందిన తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు నౌషద్ ఆహ్వానం మేరకు వారి కుమార్తె జన్మదిన వేడుకలకు మరియు గార్మి వేడుకకు ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఆదినారాయణ, మాజీ మేయర్ స్వరూప,మీడియా కోఆర్డినేటర్ హరి,కురబ నారాయణస్వామి, మరియు మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## టీటీడీ బోర్డ్ మెంబర్‌గా ఎంపికైన మల్లెల రాజశేఖర్ గౌడ్



**డోన్- సూర్య వాస్తవం:** దీపావళి శుభాకాంక్షల తో టీటీడీ బోర్డ్ మెంబర్ గా ఎంపికైన నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ గౌడ్ కి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, శుభాకాంక్షలు తెలియజేశారు.

## సీపీఎం మహాసభలను జయప్రదం చేద్దాం




**డోన్ -సూర్య వాస్తవం:** బుధవారం రోజున ప్రజా సమస్యలే పరిష్కారంగా ప్రజా గుండె చప్పుడు సిపిఎం పార్టీ పట్టణ, మండల మూడవ మహాసభలు నవంబర్ 10,11 తేదీ లలో పట్టణంలో జరుగుతున్న మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి నక్కి శ్రీకాంత్, మండల కార్యదర్శి కె. నాగరాజు పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో సిపిఎం పార్టీ మహాసభల కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పట్టణ,మండల కార్యదర్శిలు నక్కి శ్రీకాంత్, కోయిలకొండ నాగరాజు మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యలే ధ్యేయంగా పేద ప్రజల హక్కుల సాధనకై రైతాంగ వ్యతిరేక విధానా లు అవలంబిస్తున్న ప్రభుత్వాలపై ఢిల్లీ నుంచి గల్లీ దాకా పోరాడుతున్న పార్టీ సిపిఎం అని వారన్నారు. జిల్లాలోని పడమటి ప్రాంతమైన డోన్ ప్రాంతంలోని ప్రజలు, రైతులు,వ్యవసాయ కూలీలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని సకాలంలో వర్షాలు కురవక అనేక సంవత్సరాలుగా ఈ ప్రాంతంలోని రైతాంగం కరువుకాటుకు గురవుతున్నారని అరకొరగా పండిన పంటలకు గిట్టుబాటు ధర లేక దళారి వ్యవస్థ ద్వారా పూర్తిగా నష్టపోతు అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యలతో వారి కుటుంబాలలో చీకటిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.వ్యవసాయ కూలీలకు సరైన ఉపాధి లేక ఇతర ప్రాంతాలకు, రాష్ట్రాలకు వలసలు పోయి పొట్ట నింపుకుని పరిస్థితి ఈ ప్రాంతంలోని వ్యవసాయ కూలీలకు దాపరించిందని ఉపాధికై ఇతర రాష్ట్రాల్లో ఈ ప్రాంతంలోని వ్యవసాయ కూలీలు బిక్షాటన ద్వారా కుటుంబాలను పోషించుకున్న ఘటనలు అనేకంగా ఉన్నాయని తెలిపారు.అంతేకాక ఈ ప్రాంతంలోని విద్యార్థులకు ఉన్నత విద్యను అభ్యసించడానికి విద్యాసంస్థలు లేవు, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక పట్టణంలోని యువత చెడు అలవాట్లకు బానిసలై మద్యం,గంజాయి లాంటి మాదకద్రవ్యాల బారిన పడుతూ వారి జీవితాలను బలి తీసుకుంటున్నారని వారన్నారు.ఈ మహాసభలో గత మూడు సంవత్సరాల కాలంలో జరిగిన పోరాటాల పైన చర్చించి, భవిష్యత్తులో ప్రజా సమస్యల పరిష్కారం కొరకు పాలక ప్రభుత్వాలు ప్రజలపై వేస్తున్నటువంటి అధిక ధరలకు వ్యతిరేకంగా ఏ విధమైన పోరాటాలు చేయాలని పలు అంశాలపై చర్చించడం జరుగుతుందన్నారు. పాలక ప్రభుత్వల ప్రజా వ్యతిరేక విధానాల పైన, రోజురోజుకు ప్రజలపై వేస్తున్న బారాలకు వ్యతిరేకంగా, నిరుద్యోగ సమస్య పరిష్కారం కొరకు, మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యలకు వ్యతిరేకంగా ప్రజా పోరాటాలకు సిద్ధం చేసేందుకు ఈ మహాసభలు దోహదపడతాయని వారన్నారు.ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా సిపిఎం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి టి. రమేష్ కుమార్ ,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ.నాగరాజు హాజరవుతున్నారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కొండయ్య,భాస్కర్ రెడ్డి,చిన్న రహిమాన్, రామాంజనేయులు,నాగ మద్దయ్య,మధు సుధన్, శివరాం పాల్గొన్నారు.

## రక్తదానం మహాదానం



**పలాస - సూర్య వాస్తవం:** పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్ ఆవరణలో "పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవం" లో భాగంగా అక్కడి పోలీసు వారి ఆధ్వర్యంలో జేమ్స్ ఆసుపత్రి రాగోలు వారిచే మెగా రక్త దాన శిబిరం మరియు ఉచిత వైద్య పరీక్షలు జరిగాయి. బుధవారం ఉదయం ఈ వైద్య శిబిరం లో పోలీస్ కుటుంబాలు మరియు బయట ప్రజలకు మొత్తం 97 మందికి వైద్య పరీక్షలు చేశారు. అలాగే 22 మంది రక్త దానము చేసారు. వారికి ధృవపత్రాన్ని అందజేసి పండ్లను అందజేశారు.

## విద్యార్థుల అభివృద్ధికి తల్లిదండ్రులే కీలకం




**పలాస - సూర్య వాస్తవం:** విద్యార్థుల స్వంత జ్ఞాన సముపార్జన, వారి అభివృద్ధిలో అధ్యాపకుల పాత్రతో పాటు తల్లితండ్రుల బాధ్యత కూడా కీలకమని పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కుప్పిలి నరసింహమూర్తి అన్నారు. కళాశాలలో బుధవారం జరిగిన తల్లిదండ్రుల సమావేశంలో ఆయన అధ్యక్ష ఉపన్యాసం చేశారు. ఈ కళాశాలలో నిష్ణాతులైన అధ్యాపకుల బోధనతో విద్యార్థులు రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో ప్రథమ స్థానాలను అందుకుంటున్నారని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఏ.జీ.ఎం.సీ బాడ వెంకటమోహన్, సీనియర్ అధ్యాపకుడు పి.చిరంజీవులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శానిటేషన్ సిబ్బంది హెచ్చరించిన కమిషనర్



**పలాస - సూర్య వాస్తవం:** పలాస కాశీబుగ్గ పురపాలక సంఘం 2వ వార్డు పరిధి లో గల నెమలి నారాయణపురం మరియు పరిసర ప్రాంతాల్లో బుధవారం ఉదయం పలాస కాశీబుగ్గ మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు పర్యటించి స్థానిక ప్రజల వద్ద నుండి ఆయా గ్రామాలలో గల సమస్యలను తెలుసుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా రోడ్లపై ఉన్న పశువులను గుర్తించి, వాటి యజమానులతో రోడ్లపై పశువులను విడిచి పెట్టకుండా ఉండడానికి పలు సూచనలు చేశారు. ఇంకా స్థానికంగా గల శానిటేషన్ సమస్యలపై సిబ్బందికి పలు సూచనలు చేస్తూ శానిటేషన్ విషయంలో సిబ్బంది అలక్ష్యం వహిస్తే క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని అక్కడి శానిటేషన్ సిబ్బందిని హెచ్చరించడం జరిగింది.

## మాజీ మంత్రి అప్పలరాజుకు అస్వస్థత




**పలాస - సూర్య వాస్తవం:** పలాస నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మరియు మాజీ మంత్రి డాక్టర్ సిదిరి అప్పలరాజు గురువారం ఉదయం తన ఇంట్లో అధిక సమయం జిమ్ చేయడంతో అస్వస్థతకు గురయ్యారు. తక్షణమే స్పందించిన కుటుంబ సభ్యులు ఆందోళన చెందడంతో, స్వతహాగా వైద్యులు కావడంతో శ్రీకాకుళం మెడికల్ వరకు వెళ్ళి గుండె సంబంధిత (యాంజిగ్రం), సీటీ స్కాన్ పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్యం నిలకడగా ఉన్నప్పటికీ అబ్జర్వేషన్ లో ఉంచినట్లు ప్రముఖ గుండె సంబంధిత వైద్య నిపుణులు అన్నాజీరావు తెలిపారు.

## రవీంద్ర భారతి పాఠశాలలో దీపావళి వేడుకలు



**టెక్కలి - సూర్య వాస్తవం:** టెక్కలి స్థానిక రవీంద్ర భారతి పాఠశాలలో దీపావళి నాడుసెలవు దినము సందర్భముగా ఒకరోజు ముందు గానే పాఠశాలలో దీపావళి పండగ ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపాల్ పద్మజ, జ్యోతి ప్రజ్వలన చేసి, లక్ష్మీదేవి పూజతో ప్రారంభించారు. శ్రీరాముడు సీతా లక్ష్మణుడు తిరిగి అయోధ్యగా వచ్చిన ఆనందంలో, ఈ పండుగను జరుపుకుంటారని అన్నారు. ఇండ్లలో దీపాలు వెలిగించి లక్ష్మీ పూజ నిర్వహిస్తా రని తెలియజేశారు. అలాగే ఈ పండుగ శాంతి శ్రేయస్సును తెస్తుందని తెలియజేశారు. మందు గుండు మరియు బాణాసంచా కాల్ చేసేటప్పుడు తగు జాగ్రత్తలు వహించాలని అన్నారు. విద్యార్థిని విద్యార్థులు దీపాలు వెలిగిస్తూ... టపాసులు కాలుస్తూ ఆనందంగా గడిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు డీన్ నాగరాజు పాల్గొన్నారు.

## పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలి




**పత్తికొండ-సూర్య వాస్తవం:** పత్తికొండ పట్టణంలో రోడ్ కటింగ్ చేసి డ్రైనేజ్ పబ్లిక్ యూరిన్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని బుధవారం పత్తికొండ రెవెన్యూ డివిజన్ అధికారి సిపిఐ బృందం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య సిపిఐ మండల కార్యదర్శి డి రాజా సాహెబ్ సిపిఐ జిల్లా సమితి సభ్యులు గురుదాస్ కారన్న పెద్ద ఈరన్న వినతి పత్రం అందజేశారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య, సిపిఐ మండల కార్యదర్శి డి రాజా సాహెబ్ మాట్లాడుతూ......పత్తికొండ పట్టణంలో గత బ్రిటిష్ కాలంలో ఉన్న జనాభాకు తగ్గట్టుగా రోడ్లు డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేసి సౌకర్యం కల్పించి జీవనాన్ని కొనసాగించారు అయితే స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయిన పత్తికొండ పెరుగుతూ పట్టణంలో జనాభా ప్రజలు రోజు రోజుకి పెరుగుతూ వస్తూ ఉన్నది రోడ్లు మాత్రం బ్రిటిష్ వారి కాలంలో ఎంత ఎడల్పు ఉన్నదో అదే రోడ్ ఇప్పుడు ఉంటుంది పట్టణం పెరుగుతూ ప్రజల పెరుగుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా రోడ్లు వెడల్పు డ్రైనేజీ రోడ్డుకు ఇరువైపులా ఫుట్బాత్ను ఏర్పాటు చేయాల్సిన అవసరం చాలా ఉన్నది ఇతర ప్రాంతాల్లో వసతులు కల్పించడం జరుగుతున్నది పత్తికొండలో మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టు ఉన్నది పత్తికొండలో పట్టణంలో ఉన్న స్కూల్ పిల్లలు మరియు చుట్టుపక్కల గ్రామాల్లో ఉన్న స్కూలుకు పోయే పిల్లలు స్కూల్ పోవాలంటే బజార్లో వాహనాలు నిత్యం రద్దీగా ఉంటూ ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి మహిళలు వయసు మీద పడిన ముసలోళ్ళు ఏదో ఒక పని మీద రోడ్డు మీదకి రావాలంటే ప్రాణాల అరిచేతులు పెట్టుకొని నడవాల్సిన పరిస్థితి దాపరిచింది స్కూలు పోయిన పిల్లలు తిరిగి ప్రాణాలతో వస్తారో లేదని తల్లిదండ్రులు గుండె బరువుతో ఎదురుచూడాల్సిన పరిస్థితి పత్తికొండ పట్టణంలో నిత్యం ట్రాఫిక్ జామ్ తో సతమతంతో పట్టణ ప్రజలకు తీవ్ర అంతరాయం కలుగుతున్నది పత్తికొండ పట్టణానికి ఇతర ప్రాంతాల నుండి గ్రామాల నుండి వివిధ పనుల కోసం రోజూ దాదాపు 10,000 మంది వచ్చి పోతూ ఉంటారు పత్తికొండ డివిజన్ కేంద్రం ఏర్పడిన తర్వాత మరింత తీవ్రంగా ఏర్పడింది పత్తికొండ పట్టణంలో మౌలిక సౌకర్యం లేక పబ్లిక్ యూరిన్ టాయిలెట్లు లేక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు మగవారు రోడ్ సైడ్ న ఎక్కడబడితే అక్కడ యూరిన్ పోస్తు అవమానానికి గురవుతున్నారు ప్రధానంగా మహిళలు ఎక్కడ యూరనకు పోవడానికి లేకపోవడంతో వారు అలాగే బిగ్ పట్టుకుని ఉండడం ద్వారా అనారోగ్యం పాలవుతున్నారు మరియు ప్రభుత్వ కార్యాలయం అన్ని ఒకటే చోట ఉన్న కార్యాలయాలు ఆర్డిఓ .ఎమ్మార్వో. అగ్రికల్చర్ ఏడిఏ. అగ్రికల్చర్ ఏవో. సబ్ రిజిస్టర్. సబ్ ట్రెజరీ .పోలీస్ సర్కిల్ . పోలీస్ అర్బన్ కార్యాలయాలు ఒకే చోట ఉండడం ద్వారా ఆ కార్యాలలో పనిమీద రోజుకు దాదాపు 2 వేల మంది వస్తూ ఉంటారు మీరు టాయిలెట్ యూరిన్ వస్తే బిక్క పట్టుకొని ఉంటున్నారు టాయిలెట్ యూరిన్ పోవడానికి లేక మానసిక ఆందోళన చెందుతూ ఇబ్బందులు పడుతున్నారు మారుతున్న కాలానికి అనుగుణంగా ఇంత పెద్ద ఎత్తున టెక్నాలజీ వృద్ధి చెందుతున్న కాలంలో పత్తికొండ పట్టణంలో బ్రిటిష్ నాటి కాలంలో పరిస్థితులు తప్ప కనీసం మౌలిక సదుపాయాలు యూరిన్ పోవడానికి పబ్లిక్ టాయిలెట్ ఏర్పాటు చేయకపోవడం చాలా బాధాకరం అనేక ద పాలు ప్రభుత్వ అధికారుల దృష్టికి ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకుపోయిన దీని మీద దృష్టి సాధించడం లేదు మనిషికి మలమూత్రాలు విషసర్జన వస్తే తీవ్రమైన వేదన బాధ కలుగుతున్నది తక్షణమే స్పందించి పత్తికొండకు వచ్చి పోయే ప్రజలకు సౌకర్యార్థం యురన్ టాయిలెట్లు రోడ్డు వెడల్పు ఫుట్బార్తు డ్రైనేజీ ఏర్పాటు చేసి వారు పడుతున్న మానసిక ఆందోళన నుండి విముక్తి కల్పించాలని లేనిపక్షంలో పట్టణ ప్రజలని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతావని వారి హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వై ఎన్ వెంకట రాముడు జోలపురం కాశి ధృమూర్తి నరసింహులు తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వాదించిన టీడీపీ నాయకులు



**గుత్తి - సూర్య వాస్తవం:** అనంతపురం జిల్లా, ఉరవకొండ మండలం పోలికి గ్రామం లో జరిగిన గుత్తి పట్టణం కి చెందిన చిరంజీవి ఎంగేజ్మెంట్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుమ్మనూరు జయరాం తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ మరియు గుమ్మనూరు నారాయణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గుంతకల్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## కడప బ్రేక్ ఇన్‌స్పెక్టర్ విజయ భాస్కర్ రాజుపై చర్యలు

**కడప (సూర్య వాస్తవం):** అధికారై ఉండి అక్రమ వసూళ్లు పాల్పడటం హేయమని, అధికారిని ప్రశ్నించడం పట్ల డ్రైవర్ల ఆవేదన అర్థమవుతుందని, కడప ఆర్టీవో ఆఫీస్ లో బ్రేక్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న విజయ భాస్కర్ రాజు అక్రమ డ్రైవర్లు వద్ద వసూళ్లకు పాల్పడుతూ ఉన్న వీడియో వైరల్ కావడం పట్ల రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేసారు. ఇటువంటి అధికారుల పట్ల తప్పని సరిగా చర్యలు తీసుకుంటామని , భవిష్యత్ లో మరో అధికారి ఇలాంటి చర్యలకు తావు ఇవ్వకుండా చర్యలు ఉంటాయని, రవాణా అధికార్లు యూనిఫామ్ లేకుండా రోడ్డు పై కనబడితే కఠిన చర్యలు తప్పవని మంత్రి వెల్లడి చేసారు. రవాణా అధికారులు శాఖకు కీర్తి తెచ్చేలా విధులు నిర్వహించాలని అధికారులకు మంత్రి సూచన చేశారు. జరిగే ఘటనపై మంత్రి అరా తీశారు. తదుపరి చర్యల నిమిత్తం నియమాల ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# అప్పుల ఊబిలో ఉల్లి రైతు





**అనంతపురం బ్యూరో – సూర్య వాస్తవం:** గుత్తి, పామిడి, పెద్దవడుగూరు, యాడికి మండలాల్లో ఉల్లి సాగు చేశారు. ఇప్పుడిప్పుడే కోత కోస్తున్నారు. సగానికి పైగా ఉల్లి కుళ్ళి పోయింది. ఎకరాకు పదిహేను ప్యాకెట్లు సరిగా ఉండటం లేదు. 50 కేజీల ప్యాకెట్ ధర అమాంతం పడిపోయి వంద రూపాయలు అడుగుతున్నారు. మరోవైపు కర్నూల్ వ్యవసాయ మార్కెట్లో ఉల్లి రైతుల కష్టాలు రోజురోజుకు తీవ్రమవుతున్నాయి. ఈనామ్ సర్వర్ సమస్యతో కొనుగోళ్లు మందకొడిగా కొనసాగుతున్నాయి. వారం రోజులుగా రేయింబవళ్లు పడిగాపులు కాశారు. సరకు కుళ్ళి పోవడంతో పెద్ద ఎత్తున నష్టపోయారు. వ్యాపారస్తులు ధరలు తగ్గించేసి రైతులను నిలువునా దోపిడీ చేస్తున్నారు. క్వింటాలుకు వెయ్యి రూపాయలు ధర తగ్గించేశారు. వ్యాపారస్తులు పది లాట్లు గరిష్ట ధర రాసి మిగిలిన సరుకంతా రెండు నుంచి మూడు వేల లోపే ధర రాశారు. గత వారంలో మధ్యస్థ ధర 3,919 రూపాయలు ఉంటే ప్రస్తుతం 2,669 కి పడిపోయింది. మార్కెట్ కు ఉల్లి సరకు పోటెత్తడంతో వ్యాపారస్తులు సిండికేటయ్యారు. సరకు నాణ్యత సరిగా లేదని పచ్చి సరకు ఎక్కువగా ఉందని, ముతికుళ్ళు ఉందంటూ ఎదో ఒక సాకుతో తక్కువ ధరకు సరకు తీసుకుంటున్నారు. త్రైతుల సమస్యపై దృష్టి సారించాల్సిన మార్కెట్ కమిటీ పట్టించుకోలేదు. మార్కెటింగ్ కమిటీ సభ్యులు సత్వరమే మంత్రి అధికారులు వ్యాపారస్తులు మాట్లాడి సరకు నాణ్యత బట్టి గిట్టుబాటు ధరలు వచ్చేలా వ్యాపారస్తులను ఒప్పించాల్సి ఉంది. ప్రభుత్వం ఏమీ పట్టనట్లు సంబంధం లేని వ్యవహారం అన్నట్లు మీనమేషాలు లెక్కిస్తున్నారు. కర్నూలు మార్కెట్ యార్డులో గత కొన్ని రోజులుగా ఉల్లి రైతులు పడుతున్న కష్టాలను గౌతమ బుద్ధ అభివృద్ధి సమాఖ్య ఉపాధ్యక్షుడు బాయినేని నాగేంద్రప్రసాద్, ఇతర ప్రతినిధులు పరిశీలించారు. అధికారుల నిర్లక్ష్యానికి నిరసన వ్యక్తం చేస్తూ ధర్నా చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఈనామ్ సర్వర్‌ను అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. దాదాపు వారం రోజులుగా సర్వర్ పని చేయక అధికారులు ఏమీ చేయలేని పరిస్థితి ఎదుర్కొంటున్నారని, ఈ పరిస్థితిని మార్చాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇటీవల కురిసిన వర్షాలు ఉల్లి రైతును కోలుకోలేని దెబ్బతీశాయి. మార్కెట్లో కాస్తోకూస్తో రేటు ఉందనుకుంటే రైతుల ఆశలు ఆవిరయ్యాయి. అప్పులు చేసి పంట సాగు చేసి నష్టాలను మూటగట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని రజాపురం రైతులు బాబా ఫక్రుద్దీన్ వాపోయారు. కోడుమూరు మండలంలోని వెంకటగిరి గ్రామం ఉల్లిసాగుకు ప్రత్యేకం. ఇక్కడ ఏటా ఖరీఫ్ సీజన్ కింద సుమారు 2వేల ఎకరాల్లో ఉల్లి పంట వేస్తారు. ఈ గ్రామ రైతులు గత కొన్నేళ్లుగా ఉల్లిని మాత్రమే సాగు చేస్తున్నారు. గ్రామంలో నల్లరేగడి పొలాలు అధికం. మంచి పదునైన వర్షం కురిస్తే సుమారు 20 రోజుల వరకు మొక్కకు తడి అందుతుంది. ఉల్లి సాగుకు నీరు చాలా అవసరం. వర్షంపై నమ్మకం ఉంచి రైతులు ఉల్లిసాగు చేస్తారు. వర్షాధారం కింద సాగయ్యే ఉల్లి మూడు నెలల కాలవ్యవధిలో చేతికందుతుంది. రజాపురం, పెద్దొడ్డి, అబ్బేదొడ్డి ఈ ఏడాది జూలై ఆఖరు నుంచి ఉల్లినాట్లు వేశారు. పంట సాగుకాలంలో అడపాదడపా వర్షాలు పడడంతో ఉల్లి బెట్ట లేకుండా ఎదిగింది. అయితే వరుసగా వర్ాషలు కురవడంతో పొలాల్లో వర్షపునీరు నిలిచి బురదగా మారాయి. ఉల్లి కోతలు ఆలస్యమయ్యాయి. పంట నాణ్యత దెబ్బతిన్నది. వర్షాలు తెరపిచ్చాక రైతులు కోతలకు దిగడంతో కూలీలకు డిమాండ్ పెరిగింది. ఎకరా ఉల్లి పీకేందుకు రూ 2వేలు, కోతకు రూ 9వేలు, పొలం నుంచి ఉల్లిని కల్లం చేర్చుటకు ట్రాక్టర్ ట్రిప్పుకు రూ వెయ్యి, గ్రేడింగ్ చేయడానికి ఒక్కో కూలీకి రూ. 600 చొప్పున ఖర్చు అయ్యిందని రైతులు అంబటి రామకృష్ణ, బాలన్న, చగొండ రామాంజినేయులు, బాషా తెలిపారు. ఎకరా ఉల్లి సాగు పెట్టుబడి రూ. 80 వేలు పైనే అయ్యిందని వాపోయారు. అధిక వర్షాలతో ఉల్లి దెబ్బతిని 30 నుంచి 50క్వింటాళ్లు మాత్రమే దిగుబడి వచ్చింది. వేలకు వేలు పెట్టుబడితో సాగుచేసిన రైతులు ఉల్లి అమ్ముకోవడానికి పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. కర్నూలు మార్కెట్లో ఉల్లి కొనుగోళ్లు నెమ్మదించడంతో గ్రామాల్లోకి వ్యాపారులు రావడం లేదు. దీంతో గత వారం రోజులుగా కల్లాల్లోనే ఉల్లిని ఆరబోసుకున్నారు. రోజూ గ్రేడింగ్ చేసుకుంటూ కాపాడుకుంటున్నారు. కల్లాల్లోనే గడుపుతున్నారు. అయితే కర్నూలు మార్కెట్లో ఉల్లి దిగుబడులు పెరిగి కొనుగోళ్లు జాప్యం కావడంతో రెండు రోజుల నుంచి ఇద్దరు, ముగ్గురు రైతులు కలిసి తాడేపల్లి గూడేనికి ఉల్లిని తరలిస్తున్నారు. ప్రభుత్వం మార్కెట్ వ్యవస్థను సప్లై చైన్ వ్యవస్థను పటిష్టం చేస్తే రైతు బాగుపడతాడు, లేకపోతే అప్పుల ఊబిలో కూరుకుపోయి వ్యవసాయం మానుకుంటాడు. ప్రభుత్వం సత్వరమే మార్కెట్ వ్యవస్థను, ఈనామ్ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ చిన్న సన్నకారు రైతులకు ఊతమిచ్చే విధంగా రూపకల్పన చేయాలని డా. ముచ్చుకోట. సురేష్ బాబు, ప్రొ జి. వెంకటశివారెడ్డి కోరారు.

## అన్నా క్యాంటీన్లు మూసేసిన
# నరరూప రాక్షసుడు జగన్ రెడ్డి

**- బడుగు బలహీన వర్గాల పార్టీ తెలుగుదేశం**
**- మంత్రి సవితమ్మ**



**అనంతపురం – సూర్య వాస్తవం:** అన్న కాంటీన్లు మూసేసి పేదల పొట్ట కొట్టిన నరరూప రాక్షసుడు జగన్మోహన్ రెడ్డి అని శ్రీ సత్య సాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పెనుకొండ మండల కేంద్రంలో అన్న క్యాంటీన్ ప్రారంభించి 500 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా మంత్రి సవితమ్మ అన్నా క్యాంటీన్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నా క్యాంటీన్ నందు భోజనం వడ్డించారు. అనంతరం మీడియాతో మంత్రి సవితమ్మ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం తెలుగుదేశం పార్టీ ని నందమూరి తారక రామారావు పార్టీని స్థాపించారని ఆయన ఆశయంతో గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో నారా చంద్రబాబునాయుడు పెద్ద ఎత్తున అన్న క్యాంటీన్ లను ప్రారంభించి పేదల ఆకలని తీర్చాలని అన్నా క్యాంటీన్లను ప్రారంభించారని తెలియచేసారు. మా నాయకుడు చంద్రబాబునాయుడు ఆదేశాలతో అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్న పేదలకు అన్నం పెట్టాలని ఉద్దేశంతో 5 రూపాయలకే అన్న క్యాంటీన్ ద్వారా కడుపు నింపాలన ఉద్దేశంతో క్యాంటీన్లు ప్రారంభించామని నేటితో 500 రోజులు పూర్తి చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని మంత్రి సవితమ్మ అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే క్యాంటీన్లు అన్నిటిని ధ్వంసం చేసి పేదల పొట్ట కొట్టిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని మంత్రి సవితమ్మ అన్నారు. అదేవిధంగా నారా చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ ఆశయాలు నిరూపించు కోవాలి అని ఒక సంకల్పంతో ఎన్నికలకు ముందు పేద ప్రజల కోసం తిరిగి అన్న క్యాంటీన్ లను ప్రారంభిస్తామని వాగ్దానం చేసి ప్రభుత్వం ఏర్పాటైన రెండు నెలలకే అన్న క్యాంటీన్లను ప్రారంభించి పేదల ఆకలి తీర్చిన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుని మంత్రి సవితమ్మ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డిజిటల్ అరెస్టు పేరుతో వచ్చే కాల్స్‌పై అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా ఎస్పీ జగదీష్**



**అనంతపురం – సూర్య వాస్తవం:** డిజిటల్ అరెస్టు పేరుతో సైబర్ నేరగాళ్ళు వల ద్వారా వీడియో కాల్స్ చేసి మోసాలకు పాల్పడు తున్నారని. అలాంటి వారిపట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ జగదీష్ విజ్ఞప్తి చేశారు. ఈ తరహా కాల్స్ మరియు వీడియో కాల్స్ తో సైబరు మోసగాళ్ళు ప్రజలకు వల వేస్తున్నారన్నారు. ప్రజలను భయపెట్టి, వారి నుండి డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. సైబరు మోసగాళ్ళు ప్రజల మొబైల్స్ కు ఫోను చేసి తాము ఫెడెక్స్ లేదా బ్లూ డాట్ కొరియర్స్ నుండి మాట్లాడుతున్నామని...చిరునామా, ఆధార్ నంబరు, ఫోను నంబరు వంటి కొంత సమాచారాన్ని ముందుగా మనకు తెలిపి, మనం బుక్ చేసిన కొరియర్ పార్సిల్లో నిషేధిత మాదక ద్రవ్యాలు, ఫేక్ పాస్ పోర్టు, బంగారం బిస్కెట్లు ఉన్నాయని, మీ ఆధార్ కార్డు పై ఉన్న %టా×వీ జూా=ఐ/ధ్మీఅని¯ూఎ% ఉపయోగించి మనీ ల్యాండరింగుకు పాల్పడుతున్నట్లుగా గుర్తించినట్లు నమ్మబలుకుతున్నారన్నారు. మాదక ద్రవ్యాలను థైవాన్, ఇరాన్, చైనా వంటి దేశాలకు పంపుతున్నారని నిర్ధారణ అయ్యిందని...కేసు కూడా నమోదయ్యిందని, విచారణ నిమిత్తం తాము సూచించిన సుదూర ప్రాంతానికి దర్యాప్తు నిమిత్తం రావాల్సి ఉంటుందన్న సమాచారంను అందిస్తారన్నారు. అంతేకాకుండా... సదరు మోసగాళ్ళు ఈ కేసు దర్యాప్తు చేస్తున్న సిబిఐ లేదా కస్టమ్స్, ఈ. డి, ఆర్ .బి. ఐ లేదా పోలీసు అధికారులతో మాట్లాడాలని తెలిపి, వేరే వ్యక్తులకు ఫోను కనెక్ట్ చేస్తారన్నారు. తదుపరి సైబరు మోసగాళ్ళు తమను ఒక పోలీసు అధికారిగా లేదా సిబిఐ అధికారిగా లేదా ఒక ప్రత్యేక దర్యాప్తు సంస్థకు చెందిన వ్యక్తిగా తనను పరిచయం చేసుకొంటూ, తన గుర్తింపు కార్డుగా నకిలీ ఐడి కార్డును పంపి, బుక్ చేసిన పార్సిల్ లో మాదక ద్రవ్యాలు ఉన్నాయని, బంగారం, నకిలీ పాస్ పోర్టువంటి వస్తువు లున్నాయని, కేసు కూడా నమోదయ్యిందని, దర్యాప్తు నిమిత్తం తమ వద్దకు రావాల్సి ఉంటుందని భయపెడతారన్నారు. తాము రాలేని పరిస్థితుల్లో ఉన్నామని చెబితే, ఆన్లైనులో కూడా దర్యాప్తుకు హాజరుకావచ్చునని, తమకు ఒక లింకు పంపుతున్నామని, వాటిపై క్లిక్ చేసి, స్కైప్ లో లేదా వాట్సప్ వీడియో కాల్ ద్వారా దర్యాప్తుకు హాజరుకావాలని సూచిస్తారన్నారు. సైబరు మోసగాళ్ళ పంపిన లింకును క్లిక్ చేస్తే, తమ బ్యాంకు సేవింగు ఖాతాల్లోని నగదు చోరీకి గురవుతుందన్నారు. మరి కొన్నిసార్లు తమతో మాట్లాడిన వివరాలను ఎవ్వరికీ తెలపకుండా గోప్యంగా వుంచాలని చెప్పి, తమపై నమోదైన కేసులో సహాయం చేస్తామని, చర్యలు నిలిపేస్తామని నమ్మించి, తాము సూచించిన బ్యాంకు ఖాతాకు భారీగా నగదు పంపాలని కోరుతారన్నారు. తమ బ్యాంకు ఖాతాను రిజర్వు బ్యాంకు సహకారంతో పరిశీలించాల్సి ఉందని, వివరాలు సేకరించి, ఖాతాలో డబ్బును కాజేస్తారన్నారు. ఫోన్లో వాట్సాప్, స్కైప్ వంటి యాప్ల ద్వారా వీడియోకాల్స్ చేసి సిబిఐ, కస్టమ్స్ మరియు పోలీసు అధికారిగా నమ్మించి, నకిలీ పత్రాలతో బెదిరించి, జైలు పేరు చెప్పి ప్రజల్ని భయపెట్టి అందినంత సొమ్మును తమ ఖాతాలకు జమ చేసుకుంటారని తెలిపారు. కావున... ప్రజలందరూ ఇటువంటి సైబరు మోసాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఫెడెక్స్, బ్లూడాట్ వంటి కొరియర్ సర్వీసులు, డిజిటల్ అరెస్టు, బిట్ కాయిన్ పేరుతో వచ్చే నకిలీ కాల్సును, వీడియో కాల్స్ నమ్మి, సైబరు మోసాలకు గురికావద్దన్నారు. ఈ తరహా సైబరు మోసగాళ్ల కాల్స్ కు భయపడాల్సిన పని లేదన్నారు. ఇటువంటి కాల్స్ కు ప్రజలెవ్వరూ స్పందించ వద్దన్నారు. మీ బ్యాంకు ఖాతా, పాస్పోర్టు, ఆధార్ కార్డు, మొబైల్కు వచ్చే ఓ.టి.పి.లను ఎవ్వరికీ చెప్పవద్దన్నారు. ఈ తరహా నేరాల్లో ఎవరైనా నగదును పోగొట్టు కొన్నట్లయితే 1930 కు లేదా నేషనల్ సైబరు క్రైం పోర్టల్లో కు రిపోర్టు చేయాలని ప్రజలను జిల్లా ఎస్పీ కోరారు.

## మంత్రిని కలిసిన బిజెపి నాయకులు



**పామిడి – సూర్య వాస్తవం:** బుధవారం రోజున రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల, ఈ దాబిళ్ళే ఎస్, సంక్షేమ శాఖ మంత్రి పెనుకొండ ఎమ్మెల్యే కురుబ సవిత నీ పెనుకొండ పట్టణంలోని వారి క్యాంప్ ఆఫీస్లో బీజేపీ యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రైజింగ్ రాజశేఖర్ గౌడ్ పామిడి మండల బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు పూజారి లక్ష్మీదేవి ఇరువురు మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.

## అసత్య ప్రచరాలను నమ్మకండి

**- ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ**



**నార్పల – సూర్య వాస్తవం:** గత కొద్ది రోజులుగా నాకు తీవ్ర జ్వరం, ఫ్లూ కారణంగా స్వల్ప అస్వస్థతకు గురైన కారణంగా వైద్యులు కొన్ని రోజులు విశ్రాంతి తీసుకోమని సూచించారనీ ఎమ్మెల్యే బండారు శ్రావణీ శ్రీ బుధవారం తన క్యాంపు కార్యాలయం వల్ల ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తనగురించి తనకు ప్రమాదం జరిగిందని వదంతులు వినిపిస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని అలాంటి ఏమి జరగలేదన్నారు. నియోజకవర్గం ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు, అధికారులకు ఫోన్ ద్వారా అందుబాటులో ఉన్నానన్నారు. అసత్య ప్రచారాలు నమ్మకండి. వీలైనంత త్వరగా నా ఆరోగ్యాన్ని కుదుటపరుచుకొని మీ అందరికీ అందుబాటులోకి వస్తానని తెలియజేస్తున్నారు. మన క్యాంపు కార్యాలయంలో ఎలాంటి కార్యక్రమాలు గాని సేవలకు గాని అంతరాయం ఉండదని తెలియజేస్తునన్నారు. మీ ప్రేమ, ఆశీస్సులతో నేను త్వరగా కోలుకోని రెండు రోజుల్లో తిరిగి మీ ముందుకు వస్తానని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు.

## వార్డులులో టీడీపీ సభ్యత్వ నమోదు



**పామిడి –సూర్య వాస్తవం:** తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు గుంతకల్ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం ఆయన తనయుడు పామిడి ఇంచార్జ్ ఈశ్వర్ ఆదేశాల మేరకు పామిడి నగర పంచాయతీ లోని పరిధిలో 3, 4 వార్డులలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమం లో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రభాకర్ చౌదరి, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి బొల్లు శ్రీనివాస రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ గౌస్ పీరా, మాజీ ఎంపీటీసీ జింకల సంజీవ, టీడీపీ నాయకులు ఆర్ ఆర్ రమేష్, మాజీ టౌన్ కన్వీనర్ బొమ్మ మోహన్, మాజీ ప్రధాన కార్యదర్శి పసుల శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి వడ్డే శివ, జిల్లా తెలుగుయువత కార్యదర్శి కరూరు శివ శంకర్, తెల్ బాషా, టౌన్ యూత్ లీడర్ 4 వార్డు రవి, 3 వార్డు టీడీపీ నాయకులు ఓబుళకృష్ణ, సంజీవ, డీలర్ వెంకటేష్, ప్రతాప్ యాదవ్, పురుషోత్తం, కిట్టా, 4 వార్డు సభ్యులు తిమ్మప్ప, సర్వేష్, డీలర్ ఓబులేసు, ఆది, రవి యువ సైన్యం, ఐటీడీపి నియోజకవర్గం అధ్యక్షులుఆవులశివ, పాల్గొన్నారు.

## రైల్వే ఉద్యోగిపై సైబర్ పంజా..!

**అనంతపురం క్రైం – సూర్య వాస్తవం:** అనంతపురం జిల్లా గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని చంద్రప్రియ నగర్ కు చెందిన షేక్ మహమ్మద్ వలీ రైల్వే గార్డ్ గా పనిచేస్తున్నాడు. నాలుగు రోజుల క్రితం ముంబై క్రైమ్ బ్రాంచ్ పోలీసులు, సీబీఐ అధికారులమని చెప్పి మహమ్మద్ వలీకి సైబర్ నేరగాళ్లు వీడియో కాల్ చేశారు. ముంబై బాంబు బ్లాస్ట్ ఘటనలో మీ పేరు ఉందని వలీని సైబర్ నేరగాళ్లు బెదిరించారు. వెంటనే నిన్ను అరెస్టు చేయకూడా ఉండాలంటే కొంత డబ్బు పంపాలని బెదిరించారు. పలు దపాలుగా మహమ్మద్ వలి నుంచి రూ. 72లక్షల సొమ్మును సైబర్ నేరగాళ్లు కొట్టేశారు. కూతుళ్ల పెళ్లిళ్లకోసం దాచిపెట్టుకున్న డబ్బులు సైబర్ నేరగాళ్లు దోచుకోవడంతో మహమ్మద్ వలి గుత్తి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. దీంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పవన్ గౌడ్



**పామిడి – సూర్య వాస్తవం:**
బుధవారం రోజున గుంతకల్లు మున్సిపాలిటీలోనీ ఆంథోని స్ట్రీట్ వాస్తవ్యులు 73 ఫ్యామిలీ జీలాన్ పిలుపుమేరకు రిసెప్షన్ కార్యక్రమనికి గుంతకల్లు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనాథ్ గౌడ్. రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి పవన్ గౌడ్ దంపతులు పట్టణంలోని మహేంద్ర కల్యాణమండపం నందు ముఖ్యఅతిధిగా హాజరై నూతన దంపతులకు ఆశీర్వాదించి, శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 (FOUNDER -N.ARIF ALI )